
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 29, అక్టోబర్ 2024 | 16 పేజీలు



## టన్ను పామాయిల్‌కు రూ.20వేలు ధర లక్ష్యం



16లో.. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# ఎలుకలు... పందికొక్కులపాలైన బతుకమ్మ చీరలు

## అధికారుల నిర్లక్ష్యానికి కోట్లాది రూపాయల విలువ చేసే చీరలు గోదాముల్లో నిల్వ



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఆడపడుచులు కొత్త చీరలు కట్టుకొని బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... జంపాలో అంటూ పాటలు పాడుతూ కోలాట నృత్యాలతో ఆదరింపచేసే లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన చీరలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో ఈ కొత్త చీరలు ఎలుకలు, పందికొక్కులు చేరి కొట్టివేయడంతో చికుపట్టిపోతున్నాయి. 2023లో ఆనాడు ఉన్న ప్రభుత్వం బతుకమ్మ చీరలను జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసేందుకు అన్ని మండల కేంద్రాలోని రెవెన్యూ కార్యాలయాలల్లో గోదాములకు సరఫరా చేసింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల కోట్లాది రూపాయలు విలువ చేసే చీరలు ఎలుకలు కొట్టివేయడం ఒక వైపు మరో వైపు క్రిమికీటకాలు చేరి ఆ చీరలకు రంధ్రాలు పడి చీకుపట్టిపోతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

2వ పేజీలో...



2 లో..


# ముందుకు సాగని పల్లె దవాఖానాలు

**10శాతం లెస్స్ ... లోకల్, నాన్ లోకల్ వివాదం**

**ముందుకు సాగని పల్లె దవాఖానాలు**

**కోటిరూపాయాల నిధులు హులిక్కేనా ...!**

సత్తుపల్లి, ప్రభాతవార్త: ప్రతి పనిని దక్కించుకోవాలనే ఆతురత ప్రతి ఒక్కరిలో ఉండటం సహజం. దక్కించుకున్న పని అధికారులు వేసిన అంచనా విలువకు దక్కించుకుంటే చేసే పని కూడా నాణ్యతగా చేయడానికి ఇష్టపడతారు. కానీ సత్తుపల్లి నియోజకవర్గంలో దాదాపు ఏడాది క్రితం డిఎంఎఫ్‌టి నిధులతో నాలుగు ప్రాంతాలలో వేసిన పల్లె దవాఖాణాల టెండర్లకు కాంట్రాక్టర్‌లు అసలు ధరలకంటే పదిశాతం తక్కువతో పనులు దక్కించుకున్నారు. నియోజకవర్గంలో సత్తుపల్లి మండలంలో రేజర్ల, గంగారం, వేంసూరు మండలంలో కేజి మల్లేల, పెనుబల్లి మండలం కారాయిగూడెంలో ఈ దవాఖాణాకు వేసిన టెండర్లలో 10 శాతం లెస్స్‌కు నాన్ లోకల్‌కు చెందిన కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. ఒకొక్క దవాఖాణాకు రూ. 25 లక్షలు అంచనా కాగా ఇందులో పది శాతం లెస్‌కు కోడ్ చేసి రూ.2.50 లక్షలు తగ్గించి నిర్మిస్తామని కాంట్రాక్టర్ ముందుకు రావడంత తక్కువ నిర్మాణాలతో కట్టే కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం కట్టబెట్టింది.



# భద్రాద్రి రాముల వారి ప్రసాదం నాణ్యమైనదే

16లో..

**నిర్ధారించిన హైద్రాబాద్ ఫుడ్ లేబరేటరీ అధికారులు రామభక్తుల్లో వెల్లువిరిసిన హర్షాతిరేకాలు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి లడ్డూ ప్రసాదం నాణ్యమైనదేనంటూ ఫుడ్ లేబరేటరీ హైద్రాబాద్ అధికారులు నిర్ధారించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో భద్రాద్రి రామభక్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. వివరాలలోకి వెళితే ... తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా దేశ నలుమూలల ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వరుని లడ్డూ ప్రసాదం నాణ్యతగా లేదని పలు ఆరోపణలు..

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేసే చర్యలు చేపట్టాలి



16లో..

మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య

కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: ప్రజావాణికి వచ్చినటువంటి దరఖాస్తులు త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కమీషనర్ అభిషేక్ అగస్త్య వివిధ విభాగాల అధికారులను ఆదేశించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయలో సోమవారం కమీషనర్ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. బైపాస్‌రోడ్‌లో నివశిస్తున్నటువంటి ఒక ఇంటి యజమాని తమ ఇంటి వెనుకాల ...

# ఎలుకలు... పందికొక్కులపాలైన బతుకమ్మ చీరలు

(మొదటి పేజీ తరువాయి..)

బతుకమ్మ పండుగ సందర్భంగా నిరుపేదలైన మహిళలు కొత్త వస్త్రాలు కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉన్నవారందరికి సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ చీరలను మండల కేంద్రాల్లో జిల్లాకు పంపింది. జిల్లా కేంద్రం నుంచి ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోని గోదాములకు బండిల్స్‌తో చీరలు చేరాయి. అక్కడ నుంచి గ్రామాల వారిగా మండల అధికారులు స్థానిక అధికారుల ద్వారా మహిళల జాబితాను తయారు చేసి గ్రామాల వారీగా పంపిణీ చేయాల్సి ఉంది. అలాంటి కోట్లాది రూపాయల విలువ చేసే చీరలను పేద మహిళలకు పంపిణీ చేయకపోవడంతో మండల కేంద్రాల్లో పనికిరాకుండా దర్శనమిస్తున్నాయి. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ చీరలను మహిళలకు సరఫరా చేయాలని నిర్ణయించి గోదాములకు పంపింది. ప్రభుత్వం నిర్లక్ష్యం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో మండల కేంద్రాల్లో ఎక్కడికక్కడ బండిల్స్ రూపేనా అడ్డగోలుగా పడి ఉన్నాయి. ఒక వైపు దుమ్ముధూళి, మరోవైపు క్రిమి కీటకాలు పందికొక్కులు, ఎలుకలు రంధ్రాలు చేయడంతో ఆ చీరలు మహిళలు కట్టుకోవడానికి కాదు కదా ఎందుకు పనికిరాకుండా పోయాయి. 2023లో బతుకమ్మ పండుగ అయిపోయి 2024 బతుకమ్మ పూర్తయిపోయింది. ఇంకా వాటిని పంపిణీ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. మండల కేంద్రాలకు తనిఖీలు చేసే జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులు సైతం వాటిని పట్టించుకోకపోవడం పట్ల మహిళలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన చీరలను పంపిణీ చేయకపోవడంతో ఆ చీరలు వాటి ఆనవాళ్లను కోల్పోవడంతో మహిళలు అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఇలా మండల కేంద్రాలకు సరఫరా అయి నిల్వ ఉన్న చీరల విలువ సుమారు కోట్లాది రూపాయల్లో ఉంటుందని తెలుస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో మహిళలు సర్వసం కోల్పోయారు. కొన్ని స్వచ్ఛంద సంఘాలు, కొందరు ప్రజాప్రతినిధులు సైతం మహిళలకు వస్త్రాలను పంపిణీ చేసి ఆదుకున్నారు. మండల కేంద్రాల్లో మూటలు కట్టి నిల్వ ఉన్నచీరలను కనీసం వరద బాధితులకు అయిన పంపిణీ చేయకపోవడం పట్ల వరద బాధిత మహిళలు అధికార వ్యవహారశైలిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయల విలువ చేసే చీరలు, మరికొన్ని రోజులు గోదాముల్లో ఇలాగే నిల్వ ఉంచితే ఎందుకు పనికిరాకుండాపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

## టన్ను పామాయిల్‌కు రూ.20వేలు ధర లక్ష్యం

### రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగు పెంపుకు పెద్దపీట

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**దమ్మపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

టన్ను పామాయిల్‌కు రూ.20వేల కనీస మద్దతు ధర అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పామాయిల్ సాగుపై నూతన విధానాలు అధ్యయనం చేయడం కోసం మలేషియాలో 3 రోజులు పర్యటించిన అనంతరం స్వగ్రామం వచ్చిన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మలేషియాలో పామాయిల్ సాగు సాంకేతిక పద్ధతులు, ప్రాసెసింగ్ ప్లాంట్స్, రిఫైనరీ ప్లాంట్స్‌ను పరిశీలించామని మలేషియాలో పామాయిల్, వ్యవసాయ మంత్రులను కలిసినట్లు తెలంగాణ-మలేషియా మధ్య వ్యాపార వాణిజ్య అవకాశాలపై చర్చించామన్నారు. అక్కడ రోజుకు దాదాపు 1000 కిలోమీటర్ల వరకూ పర్యటించి సాగు విధానాలు పరిశీలించినట్లు తెలిపారు. ముఖ్యంగా అక్కడ ఎక్కువగా భూములు ఎత్తుపల్లాలు, మట్టి కొండల వలే ఉన్నాయని వాటిపై ప్రధానంగా పామాయిల్ సాగు చేస్తున్నారని అన్నారు. ఎక్కడ బోర్లు లేవని ప్రతీరోజు సాయంత్రం అక్కడ వర్షం పడుతుందని తెలిపారు. అంతర్ పంటలు లేకుండానే పామాయిల్‌ను అక్కడ సాగు చేస్తారని అక్కడ రైతులకంటే కంపెనీలే ఓ 10వేల ఎకరాల్లో పామాయిల్ వేసి వారికే ఓ ఫ్యాక్టరీ ఉంటుందని అలా అక్కడ సాగు విధానం జరుగుతుందన్నారు. విడిగా రైతులు సాగు చేయడం తక్కువఅని అన్నారు. ముఖ్యంగా ఈ పర్యటనలో పొట్టి మొక్కలు, గెలలు కోసే యంత్రాలు, ఇతర సాంకేతిక అంశాలపై ప్రధానంగా పరిశీలించామని అన్నారు. ఇక్కడ వలే అక్కడ మొక్కలు ఉన్నాయని కాని గెలలుకోసే యంత్రాలను మాత్రం ఫైబర్ మిషన్ల ద్వారా కోస్తున్నారని ఈ యంత్రం గెలలు కోసే సమయంలో ఒకవేళ కరెంట్ వైర్లకు తగిలినా ఎటువంటి ప్రమాదం జరగదన్నారు. వీటిని ఇక్కడకు తీసుకురాబోతున్నామన్నారు. ప్రస్తుతం నాటిన పామాయిల్ మొక్కలు కొన్ని గెలలు రావడం లేదని తద్వారా రైతులు ఆ మొక్కను తొలగించి కొత్తమొక్కలు పెట్టుకోవడానికి సమయం వృధా అవుతుంది కనుక అలాంటి మొక్కలను ముందు గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. మలేషియా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రంలో సీడ్ నర్సరీలు స్థాపించి లేటెస్ట్ సీడ్ మిషన్ ద్వాఆర ఎక్కువ గెలలు వచ్చే మొక్కలు తయారు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అక్కడ పామాయిల్‌కు అంతర్ పంటలు వేయరని అన్నారు. కాని ఇక్కడ పరిస్థితులను బట్టి పామాయిల్ అంతర్ పంటగా కోకో, వక్క, మిరియం సాగు చేయడం జరుగుతుందని వీటితో పాటు మునగ కూడా ప్రస్తుతం బాగుందని దీనిపై ప్రోత్సాహకాలు కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఏది ఏమైనా రైతు నష్టపోకుండా ఉండేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని అన్నారు. పంటలు ఎంపిక విధానం, పంటలు పండే విధానం, దానికి ధర ఉండే విధానం, మార్కెట్ ఉండే విధానం ఇలా రైతుకు స్థిరంగా ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నటులు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని జిల్లాలో పామాయిల్ సాగు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్, రావు గంగాధర్‌రావు, కెవి, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## కందిపాడులో వైద్యశిబిరం

**చర్ల, ప్రభాతవార్త ::**

మండలంలోని కందిపాడు గ్రామంలో వైద్యాధికారులు శ్రీధర్ నేతృత్వంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న గ్రామస్తులకు ఆర్‌బిఎస్కె డాక్టర్ సందీప్, వైద్యపరీక్షలను నిర్వహించారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచ్చిచల్లార్చిన నీరును త్రాగాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అయితే వైద్యశాలకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ అసిస్టెన్స్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, సూపర్‌వైజర్ రాంప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, స్వరూప ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా చేస్తున్న ఇరువురిపై కేసు నమోదు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని గ్రామాల్లో, చర్ల సంతలో ఛత్తీస్‌ఘఢ్ సంతల్లో రైతుల వద్ద తక్కువ ధరకు ఆవులు, ఎద్దులు, దూడలను కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. అశ్వాపురం మండలానికి చెందిన మారాసుసాయి, అబ్దుల్‌కలీంలు 34 పశువులను ఆదివారం అక్రమంగా రవాణా చేసి గోదావరి నది దాటించాలని ప్రయత్నిస్తుండగా గంగోలు గ్రామశివారులో పశువులను ఉంచగా సమాచారం తెలుసుకున్న పోలీసులు పశువులను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా పశువులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సుక్మా జిల్లాలో నక్సల్స్ అరెస్టు

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ డివిజన్ పరిధిలోని సుక్మా జిల్లా కేర్లపాల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. నక్సల్స్ నిర్మూలన ప్రచారంలో భాగంగా గ్రామాలకు వెళ్ళిన పోలీసు బలగాలకు అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు సంచరించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద నుంచి టిఫిన్‌బాంబులు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో కవ్వాసి హిడ్మా, కవ్వాసి దేవా ఈ ఇరువురు మావోయిస్టు మిలీషియా సభ్యులుగా కొంతకాలంగా పనిచేస్తున్నారు. వీరి వద్ద మూడు కిలోల బరువున్న టిఫిన్‌బాబు, మూడు బ్యాటరీలు, రెండు డిటోనేటర్, ఒక విద్యుత్ వైర్ బండిల్ లభ్యమయ్యాయి. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.



## ముందుకు సాగని పల్లె దవాఖానాలు

(మొదటి పేజీ తరువాయి..)

దవాఖానాలు నిర్మించడానికి కాంట్రాక్టర్లు టెండర్ ద్వారా దక్కించుకున్నప్పటికీ ఆయా గ్రామాల వారు ఇతర ప్రాంతాల నుండి వచ్చి మా గ్రామాల్లో కట్టడం ఏమిటని అడ్డు తగలడంతో కాంట్రాక్టర్లు చేసేదేమీ లేక ఈ పనులు నిర్మాణాలు చేపట్టకుండా జాప్యమవుతూ గడిచింది. ఈ పై మూడు గ్రామాల్లో ఏదో వ విధంత పనులు ప్రారంభించినప్పటికీ అవి నడుస్తూ, ఆగుతూ పనులు కొనసాగుతున్నాయి. ఒక చోట కారాయిగూడెంలో ఆ పనులే ప్రారంభించలేదు. కొన్ని చోట్ల అసలు టెండర్‌దారులకు అడ్డం తిరిగేసరికి ఆయా ప్రాంతాల్లో బినామీ కాంట్రాక్టర్లు పనులు చేపట్టారు. ఇందులో అసల అనుభవం లేని కాంట్రాక్టర్లు సైతం ఈ పనులు చేపట్టడంతో ఈ నిర్మాణాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేక పోవడం దీర్ఘకాలింగా ఉండాల్సిన ఈ నిర్మాణాల తీరు ఇక ఏవిధంగా ఉంటాయోనని ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులకు టెండర్లు జరిగి ఏడాది కావొస్తున్నప్పటికీ పూర్తి కాకుండా నత్తనడక నడుస్తున్న తీరు పట్ల ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. ఈ పనులు దీర్ఘకాలికంగా ఉండాల్సినవి సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల బినామీ కాంట్రాక్టర్లు నాసిరకం మెటీరియల్స్‌తో నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నిర్మాణాల ప్రదేశాలకు, ఇంజనీరింగ్ అధికారులకు 100 కి. మీటర్ల దూరం కావడం వల్ల అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని విమర్శలు వస్తున్నాయి. అ సలు అంచనాకు 10 శాతం లెస్ పోను జిఎస్‌టి ఈ రెండు మినహాయింపులో దాదాపు రూ.5 లక్షల మేర కటింగ్ అవడంతో ఈ నిర్మాణాలకు వాడే మెటీరియల్స్ స్టీలు, సిమెంట్, చిప్స్, ఇసుక రేట్లు విపరీతంగా పెరగడంతో కాంట్రాక్టర్‌కు మిగిలే సంగతి దేవుడు ఎరుగు,

దీని పూర్తి చేయడం ఎలా దేవుడా అని టెండర్ దారుడు ఓ వైపు ఆందోళన చెందుతున్నారు. ఇవి అన్ని ఖర్చులు పోను గిట్టుబాటు కావాలంటే కాంట్రాక్టర్ నాసిరకం మెటీరియల్ వాడటం లప్పదని కరకండిగా పేర్కొనడం విశేషం. దీర్ఘకాలికంగా ఉండాల్సిన ఈ బిల్డింగ్ నిర్మాణాల్లో నాణ్యమైన మెటీరిల్ ఉపయోగించి నిర్మించాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఇంజనీరింగ్ అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**సారపాక, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో సోమవారం సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబురాఉల చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బూర్గంపహాడ్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకిన మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా నాయకులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మాజీ జెడ్పిటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట విజయ గాంధీ ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. కేక్ కటింగ్ చేశారు. అనంతరం వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. సేవాకార్యక్రమాలను కాంగ్రెస్ శ్రేణుల సహకారం సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు, యువజన నాయకులు భజన ప్రసాద్, బూర్గంపహాడ్ టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు, బీసీ సంఘం నాయకులు దాసరి సాంబ, చిప్పా రాజు, మాజీ సర్పంచ్‌లు తాటి వీరాంజనేయులు, పాయం వెంకటేశ్వర్లు, తాటి సత్యనారాయణ, అరియం కృష్ణమూర్తి, బొర్రా శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించే గొప్ప నాయకుడు శ్రీనన్న





**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

తాను అధికారంలో ఉన్నా... లేకున్నా... ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా అన్నా శ్రీనన్న అంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి కార్యకర్తలు, ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించే మహా వ్యక్తి పొంగులేటి శ్రీనన్న అని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం ను పురస్కరించుకొని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలో జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామేపల్లి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.తాళ్ళగూడెంలోని మార్త వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సావాల నడుమ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, జిల్లా తెలుగుదేశం నాయకులు తోటకూరి శివయ్య మాట్లాడుతూ.... గత ప్రభుత్వం చేసిన భారీ అవినీతి వల్ల ఇష్టారాజ్యపు కుటుంబ పరిపాలన , నియంతృత్వ పోకడల వలన గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అభివృద్ధి కంటే రూ. 3లక్షలు మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ నేడు ఎంతో వెనుకబడి పోయిందని,నిరుద్యోగుల శాతం పేదరిక శాతం పెరిగిపోయిందన్నారు.గత 10ఏళ్ళ నుండి పేదలకు రేషన్ కార్డులు,ఇండ్లు, జీవనోపాధి లేక వలస పోతున్నారని అన్నారు.ఇటువంటి సమయంలో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి పొంగులేటి శ్రీనన్న అని, భారతదేశంలో ఏ వ్యక్తి చేయని విధంగా చాలెంజ్ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా తన ప్రభావంతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, ప్రభుత్వం కు ఎంతో ఆర్థిక భారం ఉన్నా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందని తెలంగాణకు ఒక దిక్సూచిగా పేద ప్రజల పెద్దన్నగా పొంగులేటి శ్రీనన్న చిరస్థాయిగా నిలిచిపోతారని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులుఎస్‌కె ఫత్తే మహమ్మద్, డాక్టర్ నెల్లూరి చందన, పాస్టర్ గుంటి శాంసన్, మండల నాయకులు దొడ్డిగర్ల సుందరం,బానోత్ నర్సింహా నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, ఎస్‌కె రబ్బానీ పాషా, మేకల మహేష్ బాబు, పల్లె వెంకట్రాములు, అంబడిపూడి సత్యనారాయణ, భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా సుమన్, బండి లక్ష్మీనర్స్, బండి ఎల్లయ్య, దొడ్డ వెంకన్న, చింతల వెంకయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, ఇట్టా శ్రీను, కోల వెంకటేశ్వరున్న, మల్లెంపాటి అప్పారావు, బొడ్డు లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మొక్కుబడిగా 'ప్రజావాణి'..?
### ఆయారాం..గయారాం...?

**కూసుమంచి, అక్టోబర్28 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి నిర్వహణపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. దీంతో అసలు ప్రజావాణిపై మండల ప్రజలకు ఎంత అవగాహన కల్పిస్తున్నారో..?ప్రజావాణి ప్రాముఖ్యత ఎంతవరకు జనబాహుళ్యంలో ప్రచారం అవుతుందో అర్థమవుతుంది. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజల సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ప్రజావాణి నిర్వహించి సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచిస్తే, సాక్షాత్తు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రతివారం నిర్వహించే ప్రజావాణి మాత్రం అందుకు విరుద్ధంగా జరగడం విడ్డూరం.

### ఎంతమంది హాజరవుతున్నారో సస్పెన్స్..

ప్రజావాణి కార్యక్రమానికి మండలంలో ప్రతిడిపార్ట్ మెంట్ నుంచి సంబంధిత అధికారి హాజరవ్వాలి. కానీ కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించబడే ప్రజావాణిలో మాత్రం ఎవరు హాజరవుతున్నారో, ఎవరు గైర్హాజరవుతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది.

### అసలు ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో అయోమయం

కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో అసలు ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో, బాధితులు ఏఏ సమస్యలపై కార్యాలయంకు వస్తున్నారో వెల్లడించపోవడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కరించబడుతున్నాయో అయోమయం నెలకొంది. అసలు కార్యాలయ సిబ్బందికి అధికారులంతా కార్యాలయంలో ఉంటే అది ప్రజావాణి అనేది కూడా తెలియక, బాధితులు ఎవరైనా వస్తే మీటింగ్ జరుగుతుందని సమాధానం చెబుతుండడంమే ప్రజావాణిపై అధికారులు ఎంత చిత్తశుద్ధి కలిగి ఉన్నారో అర్థం అవుతుంది.

### ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

మండలకేంద్రంలో నిర్వహించబడుతున్న ప్రజావాణి నిర్వహణ గోప్యతపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకుని, ప్రతిగ్రామంలో ప్రజావాణిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాలకు మౌలిక వసతులు: కొత్తపల్లి



**వైరా, అక్టోబర్28,ప్రభాతవార్త:**

ప్రభుత్వం కల్పించే వసతులతో పాటుగా పాఠశాల సిబ్బంది కూడా వారి ఆర్థిక పరిస్థితి అనుకూలంగా పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని వైరా మున్సిపాల్ వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సిపిఎస్ ప్రాథమిక పాఠశాల నందు పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ యాస కృష్ణకఉమారి వారి భర్త ప్రభుత్వ ఉపాధ్యాయులు కీర్తిశేషులు గడల సత్యనారాయణ గుర్తింపుగా పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు స్పందించిన కృష్ణకుమారి పాఠశాలకు రూ. 7వేలు విలువ చేసే సామాన్లు, సిబ్బందికి లంచ్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడం యొక్క ధాతృత్వాన్ని వెలకట్టలేమని విద్యార్థుల యొక్క అవసరాన్ని తీర్చడంలో ప్రతి సంవత్సరం పాఠశాలలకు పలు రకాలుగా సహాయ సహకారాలు అందిఇంచడం మంచి పరిణామమని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి. మాధవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాసచారి, గంగవరపు గృహలక్ష్మి, పెనుగొండ ఉపేంద్రరావు, బండారు పద్మజ, కల్వ సుజాత, పుష్ప, సునీత,సైదా, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో వైరా మహిళకు ప్రధమ బహుమతి

**వైరా, అక్టోబర్28,ప్రభాతవార్త:**

ఆది యోగ పరమేశ్వర యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల27న హైదరాబాద్ లో రామంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో వైరా పట్టణం బ్రాహ్మణపల్లికి చెందిన రచ్చకొండ పద్మావతి, తండ్రి రచ్చకొండ రవి ప్రధమస్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ ఆది యోగ ఫౌండేషన్ కార్యదర్శి కె. రాజశేఖర్ పద్మావతిని అభినందించారు. ప్రశ్నాపత్రం మెమొంటో షీల్డ్‌తో పాటు గోల్డ్‌మెడల్ బహూకరించారు. ఈ సందర్భంగా వైరా పట్టణానికి చెందిన ఆరోగ్యశాఖ సిబ్బందితోపాటు పలువురు పట్టణ ప్రజలు పద్మావతిని అభినందించారు.




## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**వైరా, అక్టోబర్28,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ విచ్చేసి కేక్ కటింగ్ చేసి పొంగులేటి శీనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న శేఖర్, పొదిలి హరినాథ్, మచ్చా బుజ్జి, నంబూరి కనకదుర్గ, గుగులోతు లక్ష్మీబాయి, బిడికె. రత్నం, కర్నాటి హనుమంతరావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, కట్ల సంతోష్, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, కొల్లి రమేష్, నాళ్ళ రమేష్, గరిడేపల్లి కిషోర్, పుల్లారావు, వేల్పుల రామారావు, డేవిడ్, వాంకుడోత్ బీక్యా, దుగ్గిరాల ఏలీషా, బుడిగి వెంకన్న, దుగ్గిరాల జాకోబు, భూనాద్రి నవీన్, మోదుగు లక్ష్మయ్య, షేక్ అనీఫ్, దుర్గ, సైదుబాబు, అమర్లపూడి అబ్బాస్, అఖిల్, మందా జీవన్, షేక్ హుస్సేన్, పండు, గుగులోతు రవి, సాయి, వేముల శ్రీనాథ్, గున్నాల సురేష్, వీరయ్య,లక్ష్మయ్య, బాలరాజు, షేక్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

**వైరా, అక్టోబర్28,ప్రభాతవార్త:**

యూత్ కాంగ్రేస్ ఆధ్వరనయంలో రాష్ట్రరెవిన్యూశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి గొల్లపూడి వృద్ధాశ్రమంలో అల్పాహారం నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ నాయకులు గరిడేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమంలో ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈస ందర్భంగా జిల్లా యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ పొంగులేటి శీనన్న అంటేనే ఆపదలో ఉండే వారికి అండగా ఉండటం పేదవాడికి సహాయం చేయడం అని అటువంటి శీనన్న జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ నాయకులు దార్న రాజశేఖర్, అష్ణగుర్తి మాజీ సర్పంచ్ ఇటుకల మురళి, నల్ల రమేష్, ఈలప్రోలు వెంకటప్పయ్య, ముత్తరపు డేవిడ్, కట్ల సాయి, వేముల శ్రీనాథ్, షేక్ సైదాబాబు, జాన్‌పాషా, నిఖిల్, బెన్ని, సన్నీ, నవీన్, నితిన్, వెంకట్, రవీందరర్, రాకేష్, గోపి, మురళి, బొల్లం సాయి, ఎస్. గోపి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు పత్తి నాణ్యత ప్రమాణాలపై శిక్షణ

**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**



ప్రతీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు కామేపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ రైతునేస్తం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని కామేపల్లి మండల వ్యవసాయాధికారి బి. తారాదేవి సోమవారం తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రాం ద్వారా రైతులకు యాసంగి మొక్కజొన్న పంట యాజమాన్య పద్ధతులు, వరి పంటను కోసిన తర్వాత పత్తి తీసిన తర్వాత పాటించవల్సిన నాణ్యత ప్రమాణాల గురించి శాస్త్రవేత్తలతో లైవ్ తరగతులు మంగళవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు ఈ తరగతులకు హాజరు కావాలని ఆమె కోరారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీ మహిళ మృతి

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**

ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామ సమీపంలోని కిట్స్ కాలేజ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఆవుల పద్మ(55) ఆమె భర్త ఆవుల లక్ష్మినారాయణ బందువుల చావు నిమిత్తం తోడెళ్లగూడెం గ్రామానికి వెళ్లొస్తుండగా పొన్నెకల్లు గ్రామ సమీపంలోని కిట్స్ కాలేజ్ వద్ద వేగంగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనం కొట్టడంతో మహిళ దుర్మరణం సంఘటన చోటు చేసుకుంది. మృతురాలికి అరుణ, సంధ్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ మార్చురీకి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**-సీఐ సంజీవరావు**

**-మెగా రక్తదాన శిబిరం విజయవంతం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*




పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని భద్రాచలం పోలీసు స్టేషన్ ఆఫీసర్ వై.సంజీవరావు ఉద్ఘాటించారు. సోమవారం భద్రాచలం పోలీసు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిభిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. ముందుగా కూనవరం రోడ్డు నందు గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2లు, వివిధ స్వచ్ఛంద సంఘాలతో కలిసి ర్యాలీ ఏరియా ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. అదేవిధంగా సీఐ సంజీవరావు, పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువకులందరిని సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయలక్ష్మి, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.జాన్‌మిల్టన్, ఎన్ఎస్ఎస్ పీవోబీ సుధాకర్‌రావు, కిరణ్‌కుమార్, కళాశాల జూనియర్ అసిస్టెంట్ ఎల్.కిరణ్‌కుమార్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు రవిప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ రైతులకు ప్రభుత్వ పథకాలు అందించాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::*

అర్హులైన ఆదివాసీ రైతులకు గిరి వికాస పథకం ద్వారా వచ్చే బోర్లు మోటార్స్,త్రిఫేజ్ కరెంటు అందించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర కోరారు. సోమవారం ఐటిడిఏ గిరిదర్బార్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లుదొర మాట్లాడుతూ .. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములు, రెవెన్యూ భూములు ఎండిపోతున్న పంటలకు సాగు నీరు అందించే విధంగా ఆదివాసీ రైతులకు గిరి వికాస పథకం ద్వారా మోటార్లు, త్రిఫేజ్ కరెంటు, సౌకర్యం ఐటిడిఏ ద్వారా నేరుగా అధికారులు మధ్యవర్తులు లేకుండా ఆదివాసీ రైతులకు అందించాలని కోరారు. ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి ఏజెన్సీ మండలాలు ఐటిడిఏ అధికారులు పర్యటించి ఆదివాసీల పరిస్థితిని వారి అభివృద్ధి విషయాలను పరిశీలించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సోందె మల్లుదొర, కూరం బొర్రయ్య, రేసు ఆదినారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-మాజీ ఎంపీ సీతారామనాయక్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వం నమోదు, ఇతర విషయాలకు సంబంధించిన పాత్రికేయుల సమావేశాన్ని సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారామ నాయక్ మాట్లాడుతూ .. బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నవంబర్ 5 వరకు నిర్వహించబడుతుందని, అప్పటిలోపు విజయవంతంగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలమైన మనందరిపై ఉందని, అలాగే జిల్లాకు త్వరలో ఎయిర్‌పోర్టు రానుందని తెలియజేశారు. అనంతరం జిల్లా సభ్యత్వం ఇంచార్జ్ వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న కార్యక్రమం భద్రాచలం ఏజెన్సీ ఏరియా అయిన కానీ ద్విగ్విజయంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సమావేశంలో జాయింట్ ఇంచార్జ్ రాజేష్, భద్రాచలం సభ్యత్వం ఇంచార్జ్ ఇంచార్జ్ కుంజా ధర్మ, సీనియర్ నాయకులు త్రిపాఠి జనార్ధన్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శులు ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని వారి ప్రతిభకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు కృషి అభినందనీయమని నర్సాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం అంబేద్కర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ కలిసి ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెండవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, గణితంలో అద్భుతంగా రాణిస్తున్నారని, రాయడం, చదవడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ జీ.దుర్గారావు, పాఠశాల హెచ్.ఎం కే.చిట్టిబాబు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులున్నారు.

## భద్రాద్రిలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు మండల నాయకుడు రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో పొంగులేటి పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, చింతాటి చిట్టిబాబు, రత్నం రజనీకాంత్, చేగొండి శ్రీనివాస్, ఒగ్గెరమణ, కాపుల శ్రీను, గురిజాల గోపి, జమిర్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, రౌతుల శ్రీరామ్, సాయినాయక్, సాయితేజ, ప్రభాకర్, మహిళలు జాస్తి గంగాభారతి, పిట్టల లక్ష్మీకాంతం, మదారి, సాయి కుమారి, వరలక్ష్మి, వరకుమారి, మైథిలి, బీ.రసూల్ బీ, పాల్గొన్నారు.

## ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలి

**-ఆదివాసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కమిటీ**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ఐటిడిఏ (భద్రాచలం, ఏటూరునాగారం, ఉట్నూరు, మన్ననూర్) పరిధిలోని ఏజెన్సీ డీఎస్సీ తక్షణమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వహించాలని ఆదివాసీ విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఇరప ప్రకాష్‌దొర డిమాండ్ చేశారు. సోమవారం ఐటిడిఏ ఆవరణంలో జరిగిన సమావేశంలో డిసెంబర్ 9న ఛలో హైద్రాబాద్ ఇందిరా పార్క్ ధర్నాను ఆదివాసీ నిరుద్యోగులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌దొర మాట్లాడుతూ .. గతంలో ఐటిడిఏ పరిధిలో ఏజెన్సీ డీఎస్సీ ఉండేదని, ప్రస్తుతం జనరల్ డీఎస్సీ వల్ల ఆదివాసీలు తీవ్రమైన నష్టం జరుగుతోందని, ఐదవ షెడ్యూల్ ఏరియా ఆదివాసీ చట్టాలనిపరిగణలో తీసుకుని ఆదివాసీ నిరుద్యోగ అభ్యర్థుల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఆదివాసీల అవిద్య, అమాయత్వం, జీవన విధానాన్ని పరిగణలోకి తీసుకుని ఆదివాసీ నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో ఆదివాసీల సర్పంచ్‌ల సంఘం కన్వీనర్ పడిగ ప్రశాంత్‌దొర, భద్రాచలం ఆదివాసీ సమితి అధ్యక్షుడు పూనెం కృష్ణదొర, ముఖ్య సలహాదారులు పూనెం వీరభద్రందొర, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న అరుణాచలంలో షాపుకు వేలంపాట

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్న అరుణాచలం క్షేత్రం వద్ద దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు అమ్ముకునే షాపుకు వేలంపాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆలయ ప్రాంగణంలో సంవత్సరం కాలం పాటు కొబ్బరికాయల షాపు నిర్వహణకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల వారు ఈ వేలంపాటలో పాల్గొనాలని, ఈ నెల 30వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు దేవాలయం వద్ద పేరును నమోదు చేసి 5 గంటలకు జరిగే వేలంపాటలో పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడదాం

## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పాల్గొని రక్తదాన శిబిరాన్ని





ప్రారంభించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈమెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీసు అమరవీరుల సంస్మరణ



కార్యక్రమాల్లో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన డీఎస్పీ రెహమాన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఎస్ఐ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

గత ఏడాది జూన్ నెలలో నర్సంపేట వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఎస్సై కుమారస్వామి కుటుంబానికి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు రూ.10,05,000 నగదును చెక్కు రూపంలో అందజేశారు. డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తూ విధులు ముగించుకొని వెళ్తూ కారు ప్రమాదంలో ఎస్సై కుమారస్వామి మరణించారు. భద్రత ఇన్సూరెన్స్ విభాగం నుంచి మంజూరైన ఈ నగదును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏవో జయరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.,

## దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకునేలా చర్యలు చేపట్టాలి

*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునే లాగా





అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా అధికారులతో దీపావళి టపాసుల షాపులు ఏర్పాట్లు, చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 31వ తేదీన జరుపుకునే దీపావళి పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో షాపుల దుకాణాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. బాణసంచా దుకాణాలు ఏర్పాటుకు అనుమతులు మంజూరులో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్వోసీ, మున్సిపల్, పంచాయతీల అనుమతులు ఖచ్చితంగా ఉండాలన్నారు., ప్రభుత్వం అనుమతులు లేకుండా ఏ ఒక్కరూ షాపును నిర్వహించకూడదని, నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో చంద్రశేఖర్, ఆర్డీవోలు మధు, దామోదర్, డీఎస్పీ రెహమాన్, అగ్నిమాపక అధికారి క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో విజిలెన్స్ వారోత్సవాలు

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

కేటీపీఎస్ ఏడో దశలో సోమవారం నిఘా అవగాహన వారోత్సవాలను సీఈ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అవినీతిని నిర్మూలించడానికి, పారదర్శకత, జవాబుదారీతనంను ఉద్యోగులలో పెంపొందించడానికి సీఈ ఉద్యోగులతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ వారోత్సవాలు ఈ నెల 28 నుంచి వచ్చేనెల 3వ తేదీ వరకు జరగనున్నాయి. ఇజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, డివిజన్ ఇంజనీర్లు, ఫైర్ సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది, ఎస్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



*కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు



కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

*జూలూరుపాడు, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

జూలూరుపాడులో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూధనరెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని, పానీ నకలు మీద తీసుకున్న రైతుల రుణాలను మాఫీ గురించి ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. రెండు లక్షల పైనున్న డబ్బులను రైతులు కడితే ఇస్తామని చెప్పడం సరికాదని అన్నారు. దీనివల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇంకెప్పుడు రుణమాఫీ చేస్తారని ప్రశ్నిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, రైతులు వాటినిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం భూసార పరీక్షలకు నిధులు ఇస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా భూసార పరీక్షలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. రైతులకు భూ సమస్యలను పరిష్కారం చేయకుండా భూమాత అని యాప్ తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విలుకూరి రమేష్, ఈవీ రమేష్, ప్రసాద్, సున్నా రమేష్, కొప్పూరి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సిరిపురపు గోపాలరావులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



*చండ్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం చండ్రుగొండలో నాయకులు కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి కృష్ణారెడ్డి, దారం గోవిందరెడ్డి, మాలోత్ భోజ్యా నాయక్, బొర్రా సురేష్, లంకా విజయలక్ష్మి, నల్లమోతు రమణ, గుగులోత్ బాబు, గాదె శివప్రసాద్, కేశబోయిన నరసింహారావు, రసూల్, సంకా శంకర్, ఫజల్ బక్షి, చలపతిరావు, మునగాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామన పొంగులేటి జన్మదిన వేడుకలు



*చండ్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని గ్రామాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను పోటాపోటీగా నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందులో భాగంగానే సోమవారం చండ్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామంలో కోండ్రు రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రామకృష్ణ, ముద్దుల రాఘవులు,దుంప సురేష్, రాజిని వెంకటేశ్వర్లు, కోండ్రు రాములు, కాసిని సీతారాములు, దుంప పబ్బతయ, కాసిని మంగరాజు, సున్నం మల్లేష్, పిట్ల పాపయ్య, గోపయ్యలు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వేపై అధికారులతో సమావేశం

*చండ్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని పంచాయతీల్లో నవంబర్ 4వ తేదీ నుంచి జరిగే సామాజిక ఆర్థిక సర్వేని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యారాణిలు మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేకంగా సమీక్షించారు. మండలంలోని 9 వేలు ఇళ్లు ఉన్నాయని, ఇంటింటికి వెళ్లి సర్వే నివేదిక పూర్తి చేయాలని అన్నారు. 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజుకు పది ఇళ్ల మాత్రమే సర్వే చేయాలని చెప్పారు. 15 రోజుల్లో 150 ఇళ్లు పూర్తి అవుతాయని, 60 మంది ఎన్యుమేటర్లు నియమించామన్నారు. 75 ప్రశ్నలుంటాయని, ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఖాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుజాత రాణి, ఏఎస్‌వో భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మినరల్‌వాటర్ ప్లాంట్ పున: ప్రారంభం

*రుద్రంపూర్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*



మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ కార్యాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం పునః ప్రారంభించడం జరుగుతుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరుల దృష్ట్యా ప్రతీ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగదారులకు మినరల్ వాటర్ అందించడం జరుగుతుంది. అతి త్వరలో పూర్తి స్థాయిలో మినరల్ వాటర్ అందించగలమని పంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాకు ఏడు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ అవార్డులు



*కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు సౌకర్యాలను గుర్తించడంతో పాటు సమాజంలో ప్రభుత్వ ఆస్పత్రుల విశ్వసనీయతను మెరుగుపర్చడం కోసం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్‌ను పాటించిన జిల్లాలోని ఏడు వెల్నెస్ సెంటర్లకు అవార్డులు ప్రధానం చేసింది. ఈ అవార్డులను జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ వెల్నెస్ సెంటర్లకు అందించారు. ఇందులో కొత్తగూడెం పట్టణ పరిధిలోని సుజాతనగర్ పీహెచ్‌సీ పరిధిలోని వెల్నెస్ సెంటర్లైన సింగభూపాలెం, పాత అంజనాపురం, ఎంపీ బంజర్ పీహెచ్‌సీ పరిధిలోని టేకులచెరు, రేగళ్ల పీహెచ్‌సీ పరిధిలోని సీతారాంపురం, చాతకొండ, దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలోని మారాయిగూడెం, పాల్వంచ సీహెచ్‌సీలు ఉన్నాయి. వీటికి సర్వీస్ ప్రొవిజన్, పేషంట్ రైట్స్, ఇన్‌పుట్‌లు, సపోర్టు సర్వీసులు, క్లీనికల్ కేర్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్‌మెంట్, అవుట్‌కమ్‌ల లాంటి వైద్య నిర్వహణను నూరుశాతం పూర్తి చేసినందుకు ఈ అవార్డులు అందించారు. వీరిని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్, ఆస్పత్రుల సమన్వయ కర్త డాక్టర్ రవిబాబు నాయక్, డాక్టర్ స్పందన, బాలాజీ అభినందించారు.

## ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



*రుద్రంపూర్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలో విజిలెన్స్ వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా ఏరియాలోని జీఎం కార్యాలయంలో 28వ తేదీన సోమవారం ఏరియా జీఎం శాలెంరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, సత్ప్రవర్త పెంపొందించేందుకు అనే లక్ష్యంతో సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సంస్థలో వచ్చేనెల 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నుంచి మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, రామకృష్ణ, హన సుమలత పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబురాలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

చెకుముకి సైన్స్ సంబురాలు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని, ఆవశ్యకతను తెలియజేస్తాయని, విద్యార్థులందరూ ఈ పరీక్షల్లో పాల్గొనాలని డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... శాస్త్రీయ దృక్పదంతో శాస్త్రీయంగా ఆలోచించడం జనర విజ్ఞాన వేదిక తెలియజేస్తుందని, భావి సమాజ నిర్మాణానికి శాస్త్రీయ విజ్ఞానం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, వీరభద్రం, సీఎచ్‌శివప్రసాద్, మొక్కల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణ చేసిన వైరా ఎమ్మెల్యే



*జూలూరుపాడు, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

మండలంలోని పాపకొల్లు గ్రామంలో కొదుమూరి రాఘవయ్య, శకుంతల దంపతుల జ్ఞాపకార్థం శ్మశాన నాథుడి విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. అనంతరం ఉమా సోమలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్, అల్లాడి నరసింహారావు, దుద్దుకూరి మధుసూధన్‌రావు, యాసా నరేష్, నవీన్ రాథోడ్, రాంబాబు, శ్రీనివాసరావు, గోపు రామకృష్ణ, నున్నా కృష్ణయ్య, కాస్త్రీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన




*పాల్వంచ టౌన్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొల్లోరిగూడెం గిరిజన ఆశ్రమ హైస్కూల్‌లో బాలికలకు సేఫ్టీస్కిల్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సీఈవో కౌముది నాగరాజ్ మాట్లాడుతూ... పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు పట్ల పిల్లల్లో అవగాహన కల్పిస్తూ పిల్లలు లైంగిక వేధింపులకు గురి అవకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, లక్ష్మీ, టీచర్లు పాల్గొన్నారు.

## రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టత ఇవ్వండి



*కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదని సీపీఐ జిల్లాకార్యదర్శి సాబీర్‌పాషా, ఏఐకేఎస్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్రకుమార్‌లు అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్నా మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు



రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన రైతు భరోసా జమ చేయకుండా కాలయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలో నెట్టివేస్తోందని అన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమారి హన్మంతరావు, గుగులోత్ రాంచందర్, రమేష్, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## నేడు దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళ

*ములకలపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

స్థానిక పోలీస్ స్టేషన్‌లో నేడు అనగా మంగళవారం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను అందించనున్నట్లు ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ తెలిపారు. సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో మండలంలోని అర్హులైన దివ్యాంగులకు ఆర్‌టిసి బస్సులో 50శాతం రాయితీతో కూడిన బస్ పాస్‌లను ఉచితంగా అందించనున్నట్లు తెఇపారు. కావున దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో తీసుకొని ములకలపల్లి సెంటర్‌లో బస్‌లు ఆగు ప్రదేశానికి వచ్చి ఉచితంగా బస్‌పాస్‌లు పొందవచ్చన్నారు. ఈ క్యాంప్ ఉదయం 9గంటల నుండి ప్రారంభమౌతుందని ఈ బస్‌పాస్‌లతో దివ్యాంగులు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో 50శాతం రాయితీతో ప్రయాణించవచ్చునని కావున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలి




*ములకలపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ములకలపల్లిలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐపికెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ పంటలన్నింటికి స్వామినాధన్ కమీషన్ సిఫారుసు మేరకు కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. దళారు దోపిడి అరికట్టాలని తేమ పేరుతో పంటల ధరలు తగ్గించరాదన్నారు. అకాల వర్షాలతో తడిసిన పంటలను ఎంఎస్‌పి ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతురుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షలు ఇవ్వాలని, రైతుభరోసా రూ.15వేలు రైతులు ఖాతాల్లో జమచేయాలని, అన్ని పంటలకు రూ.500ల బోనస్ చెల్లించాలని, 58సంవత్సరాలు నిండిన రైతుకు, వ్యవసాయ కార్మికులకు రూ.10వేల పింఛను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, కోర్స రామకృష్ణ, నకిరికంటి నాగేశ్వరావు, యర్రగొర్ల రామారావు, నూపా సరోజిని, బందారు నాగేంద్రబాబు, ఈశం శివ, గోపాలరావు, కన్నారావు, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

*ములకలపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



మండలంలోని పాత శివాలయం శివారు కొమరంభీమ్ గ్రామంలో నుమారు 50 కుటుంబాల ఆదివాసీ గిరిజనులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరంభీమ్ నగర్‌లో గత 20ఏళ్ళుగా నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్నారు. వారికి కనీస అవసరాలు విద్యుత్, ఇంటి నెంబర్, మంచినీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గత ఏడాది ఓ గిరిజన మహిళ పాముకాటుకు చనిపోయిందని మంచినీరు తెచ్చుకోవాలంటే శివాలయం దగ్గర ఉన్న బోరుబావి లేక పాములేరు నుండి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ ఐడిలు అన్నీ ఉన్నాయని ఎన్నికల్లో వీరి ఓట్లు వినియోగించుకుంటున్నా కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## చిట్టెమ్మకు కమల్‌రాజ్ నివాళి



*ఎర్రుపాలెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామానికి చెందిన ఖరీదు చిట్టెమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె దిశనదికర్మలు సోమవారం జరిగాయి. చిట్టెమ్మ చిత్రపటానికి మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, మాజీ వైస్‌ఎంపీపీ సూరపనేని రామకోటేశ్వరరావు, ఖరీదు సతీష్, ఖరీదు గౌతమ్, నాగేశ్వరరావు, కోట కోటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు మండలంలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

*ఎర్రుపాలెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*
ఎర్రుపాలెం మండలంలో మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు మొలుగుమాడు నుంచి నాగవరప్పాడు వరకు రూ.2.75కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం 3గంటలకు చొప్పకట్లపాలెం నుంచి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ.3.40కోట్లు, 4గంటలకు మామునూరు నుంచి రాజులదేవరపాడు వరకు రూ.90లక్షలు, 4.30గంటలకు మామునూరు వయా లక్ష్మీపురం నుంచి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ.2.30కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు...

*ఎర్రుపాలెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన గుగులోతు జస్వంత్(11) చిన్ననాటి నుంచే గుండెలో గదులు ఏర్పడనందున తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడికి హార్ట్ ట్రాన్స్‌ఫ్లాంటేషన్ అవసరమైందని వైద్యులు నిర్ధారించారు. జస్వంత్ తల్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. హార్ట్ ట్రాన్స్‌ఫ్లాంటేషన్ కోసం సుమారు రూ.60లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఫోన్‌పే నెంబర్ 7386310224లో తమవంతు సాయం అందించాలని జస్వంత్ తల్లి కోరుతుంది.



## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట



*మధిరరూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని దేశినేనిపాలెం గ్రామంలో సోమవారం విద్యుత్‌శాఖ పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా డీఈ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పంటపొలాలకు వినియోగించే విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను తప్పనిసరిగా అమర్చుకోవడం వల్ల వినియోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ అంతరాయాలకు గురికాకుండా నాణ్యమైన విద్యుత్‌ను పొందవచ్చునని తెలిపారు. అదేవిధంగా రైతుల పొలాల్లో క్రిందకు కరెంట్ తీగెలు ఉన్నా, సర్వీస్‌వైర్లు తెగిపడి ఉన్నా వాటిని ముట్టుకోకుండా అధికారులకు, సిబ్బందికి తెలియపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్షన్ ఏఈ ఎస్.అనిల్‌కుమార్, ఫోర్‌మెన్ వి.రఘు, లైన్‌ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ ఏ.రాజు, రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు, రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయం



*బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*
అర్హులైన పేదలకు, రైతులకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ అన్నారు. సోమవారం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి హజరైన కాంగ్రెస్ నాయకులు బిపి.నాయక్ పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. ఇటీవల పంట నష్టపరిహారంపై ఏర్పడిన సంసిద్ధతపై వ్యవసాయ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పేదలకు, రైతులకు న్యాయం జరిగేలా చూడడం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, అధికారులు అందుకు సహకరించాలని కోరారు. పంట నష్టపరిహారంపై శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం నూతన సభ్యుల నమోదుకు వినతి



*బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*
మండలంలోని ఆళ్లపాడులో గీత కార్మిక సంఘంలో నూతన సభ్యులను చేర్చుకునేందుకు జిల్లా ఎక్సైజ్ సూపరిటెండెంట్ నాగిరెడ్డికి గ్రామ గీత కార్మిక సంఘం అధ్యక్షులు కందుల సత్యం నూతన సభ్యుల వివరాలు అందించారు. సోమవారం తనను కలిసిన గీత కార్మిక సంఘం సభ్యులతో నాగిరెడ్డి మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే ఎక్సైజ్ అధికారులను పంపించి నూతన సభ్యత్వాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ బిసి సెల్ మండలాధ్యక్షులు కందుల పాపారావు, నర్సింగుల సతీష్, మరీదు వేణు, కందుల శ్రీను, మరీదు శ్రీను, మరీదు హనుమంతరావు, మంద పుల్లయ్య, కందుల వెంకన్న, తోట వెంకన్న, మరీదు ముత్యాలు, గీత కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి స్కూల్ విద్యార్థులు

*మధిరరూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*
కొత్తగూడెంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి అండర్-14 బాలుర, బాలికల కబడ్డీ పోటీల్లో మధిర మండలం ఆత్కూరులోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని పాఠశాల కరస్పాండెంట్ బి.అంజన్‌బాబు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు నాగఅఖిల్, మౌనిక, కార్తీక జిల్లాస్థాయిలో అత్యంత ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు సరైన శిక్షణ ఇచ్చి వారి ఉన్నతికి కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ విద్యార్థులను అంజన్‌బాబుతోపాటు, డైరెక్టర్ చందు, పీఈటీ శివ, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇల్లూరు పాఠశాలకు బెంచీల వితరణ

*మధిరరూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ఇల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థి దుగ్గినేని భాస్కర్‌రావు తన తండ్రి దుగ్గినేని వెంకయ్య జ్ఞాపకార్థం సుమారు రూ.73వేల విలువైన పది డెస్క్ బెంచీలను సోమవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎంఏ.రషీద్ మాట్లాడుతూ దుగ్గినేని వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలను అందించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావుకు రషీద్‌తోపాటు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## నష్టపరిహారం సర్వేలోని రైతుల వివరాలు వెల్లడించండి



*బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*
నష్టపరిహారం పొందిన, సమగ్ర పంట నష్ట సర్వే నమోదు చేసిన రైతు వివరాలను వెల్లడించాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయా గ్రామాల రైతులతో కలిసి నష్టపరిహారం పొందిన వివరాల కోసం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పారుపల్లి మాట్లాడుతూ నష్టపరిహారం పొందిన రైతుల వివరాలు అందజేయాలని రైతుసంఘం డిమాండ్ చేసిందన్నారు. నేటికి వివరాలు అందకపోవడంతో మండల వ్యవసాయాధికారి వడిత్యా నాగేశ్వరరావును ఫోను ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించామని, స్విచ్ఛాఫ్ అని వచ్చిందన్నారు. ఆయా గ్రామాల్లో రైతులు వారం రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, వివరాలు అందజేయకపోవడంతో రైతులు అసహనానికి గురయ్యారన్నారు. దీంతో మండల వ్యవసాయ కార్యాలయం (రైతువేదిక)కు తాళం వేశామని తెలిపారు. ఇప్పటికైనా వ్యవసాయాధికారులు స్పందించి రైతుల వివరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, సిపిఎం నాయకులు ఉప్పర శ్రీను, రైతులు గంగుల నాగయ్య, కొంగర కృష్ణయ్య, ఏలూరి రమేష్, గాలి కోటయ్య, కొంగర వెంకటేశ్వరరావు, తదిరతులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంలో పొంగులేటి జన్మదిన వేడుకలు



*బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*
బోనకల్‌లోని శాంతి నిలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఉమ్మినేని కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి వెంకటేశ్వర్లు, బాగం నాగేశ్వరరావు, పాపరావు, సాదినేని రాంబాబు, బోయినపల్లి మురళీ, చిలక వెంకటేశ్వర్లు, కన్నీటి సురేష్, మురళీ, బీరెల్లి వాసు, కృష్ణ, గొడుగు కృష్ణ, దారగాని నారాయణ, తిరుపతి రావు, ఎలియేలు, రాములు, చిలకా శివ, ఇరుగు కృష్ణ, కోటయ్య, శాంతయ్య, రమణమ్మ, గోంగూర, పద్మ, కొరివి సురేష్ చిరుగుపాటి కృష్ణ, పాల్గొన్నారు.

## నేడు ఆర్‌అండ్‌బి రోడ్డుకు శంకుస్థాపన

*బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*
మండలంలోని రావినూతల గ్రామం నుంచి పొద్దుటూరు వరకు 11 కిలోమీటర్ల ఆర్‌అండ్‌బి రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు కోరారు.

# వారాంతపు 'సంత..'

**తెస్తున్న 'చింత..!!'**
**కూసుమంచిలో ప్రతిసోమవారం**
**నరకయాతన**
**రోడ్డుపైనే వ్యాపారస్తుల దుకాణాలు**
**అవస్థలు పడుతున్న పొరుగు**
**గ్రామాలప్రజలు**
**పట్టించుకునే నాథుడులేక నానా తిప్పలు**
**గ్రామంలోకి వెళ్లేందుకు**
**ప్రధాన మార్గం కావడంతో తీవ్ర ఇబ్బంది**
**సంత అడ్డా మార్చాలని కోరుతున్న వైనం**



*కూసుమంచి, అక్టోబర్28 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న సంత తెస్తున్న చింత అంతింతకాదు. గ్రామంలోకి వెళ్లేందుకు ప్రధాన రహదారిపై సంత అడ్డగోలుగా నిర్వహిస్తుండడంతో వాహనదారులు, పొరుగు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం కావడంతో, ఈ మార్గంనుంచే రైతులంతా తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాల్సి ఉండటం, సాయంత్రం సమయంలో తమ ఇండ్లకు చేరాలంటే పశువులు, ట్రాక్టర్లు, అరకలు సంత రోజు ఇంటికి చేరాలంటే నరకం చూస్తున్నారు. రోడ్లపైనే వ్యాపారస్తులు తమ కూరగాయలు, తదితర వస్తువులు ఉంచడంతో ద్విచక్రవాహనాలు కూడా వెళ్లేందుకు సందు ఉండటంలేదని వాహనదారులు వాపోతున్నారు.

**కన్నెత్తి చూడని అధికారులు..:** వాహనదారులు, గ్రామస్తులు ఇంత ఇబ్బంది పడుతున్నా కనీసం అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. ఇప్పుడు వరి కోతలసమయం కావడంతో హార్వెస్టర్ వాహనాలు, ట్రాక్టర్లు సైతం ఇదే మార్గంనుంచి వెళ్లాల్సి ఉంది. అంత భారీ వాహనాలు ఈ మార్గం నుంచి రావాలంటే ఎంతో ఇబ్బంది కలుగుతుంది. కనీసం గ్రామపంచాయతీ అధికారులు, మండల అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఆలోచించకపోవడం వెనుక ఆంతర్యమేంటో ననే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రధాన రహదారిపైనా రద్దీ..:** మండలకేంద్రంనుంచి వెళుతున్న సూర్యాపేట, ఖమ్మం ప్రధాన రహదారిని సైతం ఆక్రమించి దుకాణాలు, వాహనాలు నిలుపుదల చేయడంతో గ్రామంలోకి వచ్చే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే మార్గంనుంచి సాయంత్రం అయితే స్కూల్ బస్సులు, కూలీల ఆటోలు, పశువులు, ఇండ్లకు చేరాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు.

**అంబులెన్స్, ఫైరింజన్ వెళ్లాలన్నా కష్టం..:** ఈ మార్గంగుండా సంత జరిగే రోజు ఆంబులెన్స్, అగ్నిమాపక వాహనం వెళ్లాలన్నా ఎంతో కష్టంగా బయటికి రావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇంత జరుగుతున్నా ఎవరికివారు ఆ ఒక్కరోజు వెళ్లదీసుకుంటున్నారే తప్ప శాశ్విత పరిష్కారం చూపడంలేదు.

**కనిపించని బారికేడ్లు, పోలీసులు..:** సంత జరిగే రోజు కనీసం ఈ మార్గంలో భారీ వాహనాలు నియంత్రించేందుకు స్థానిక పోలీసులు బారికేడ్లు ఏర్పాటు కానీ, సిబ్బంది నియామకం కానీ కనిపిస్తే ఒట్టు. తమకెందుకులే అన్నట్లు పోలీసులు సైతం వ్యవహరిస్తుండడంతో ప్రతిఒక్కరు పెదవివిరుస్తున్నారు.

**ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి:** ఇంత జరుగుతున్నా, వాహనదారులు, గ్రామ రైతులు ఇంత ఇబ్బందులకు గురవుతున్నా మండల అధికారులు, గ్రామ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని సంత నిర్వహించేందుకు ఇబ్బంది లేని ఏరియాను ప్రకటించాలని పొరుగు గ్రామాల ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు.

## తెలంగాణ కక్ష్యపూరితమైన పాలన సాగుతోంది

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో కక్ష్యపూరితమైన వాతావరణం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆరోపించారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగడం లేదని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసి విదేశీ టూర్ ద్వారా ప్రజల సొమ్మును ఆగం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఖచ్చితంగా 100 శాతం ఉప ఎన్నిక వస్తుందని, ప్రజలు ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అమలు కాని హామీలతో ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాలం వెళ్ళదీస్తుంది తప్ప హామీలు అమలు కావడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ వర్గం అయినా ప్రశాంతంగా ఉందా అని ప్రశ్నించారు. విద్యార్థులకు, ఉద్యోగస్తులు ఆఖరికి పోలీసు ఉద్యోగస్తులు కూడా రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తున్నారంటే ప్రజా పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. భవిష్యత్తు టీఆర్ఎస్ దేనిని కార్యకర్తలు ఎవరిపై ఆధార పడకుండా ముందకు సాగాలని పాలక ప్రభుత్వాలు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే అంతకంతకు ముందుక పోతామని స్పష్టం చేశారు. సమావేశంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, అకోజు సునీల్‌కుమార్, కణితి రాముడు, కోలరాజు, రేసు లక్ష్మి, రామ్‌రెడ్డి, గుంజ ఏడుకొండలు, కాపుల సూరిబాబు, భక్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, రాఘవ, ప్రకాష్, పూజల లక్ష్మి, సీతామహాలక్ష్మి, ప్రియాంక, నాగరాజు, రాణి, కీసర యువరాజు, గుంజ బాబు, తదితరులు ఉన్నారు.

## ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-గిరిదర్బార్‌లో ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ధరఖాస్తులను, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ఆవరణంలోని సమావేశ మందరింలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఆయన హాజరై ఆదివాసీ, గిరిజనుల నుంచి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. తమ పరిధిలోని త్వరిత గతిన పరిష్కరించాలని, మిగిలినవి సంబంధిత అధికారులు నివేదించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్, ఏవో రాంబాబు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్‌వో భాస్కరన్, ఉద్యానవనాధికారి ఉదయ్‌కుమార్, టీడీఆర్‌వోఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్‌పాషా, హెచ్ఈవో లింగనాయక్, పీవీటీజీ అధికారి మణిధర్, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు, మేనేజర్ ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూయ సిబ్బంది ముదిరాజ్, భద్రమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::*

భద్రాచలం పట్టణంలోని గోదావరి బ్రిడ్జి సమీపంలో వేంచేసి ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి జీ.సుదర్శన్, అర్చకులు రవికిరణ్‌ఆచార్యలు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ .. నవంబర్ 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మొత్తం 21 రోజులు శ్రీసుందరాకాండ, మన్యుసూక్త సహిత శ్రీహనుమద్ మూల మంత్రం వైభవంగా శ్రీహనుమద్ హోమం నిర్వహించబడునని తెలియజేశారు. కావున భక్తులు విచ్చేసి హోమము ఆచరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సూచించారు.

# ప్రజాపాలన చేతకాక పోతే నేర్చుకోవాలి

**పామాయిల్ పంటను అభివృద్ధి**
**చేసింది కెసిఆర్ మాత్రమే**
**రైతుల హామీలను తీర్చలేని**
**మాయా ప్రభుత్వం**
**అభివృద్ధి చేయటం**
**చేతకాకనే హైడ్రామాలు**
**ప్రభుత్వ తీరుపై సంచలన వ్యాఖ్యలు**
**చేసిన మాజీ ఎంఎల్ఏ మెచ్చా**



*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 28 ప్రభాతవార్త :* ప్రజలు మార్పుకోరుకోవడం వల్లనే కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారు తప్ప, కాంగ్రెస్ పాలనపై ఇష్టం ఉండి కాదు. నాటి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతోనే ఈ రాష్ట్రంలో పామాయిల్ పంటసాగును అభివృద్ధి చేశామన్నారు. నేడు కొంతమంది కాంగ్రెస్ నేతలు ప్రత్యేక హోదాలో ఉండి , పామాయిల్ పంటను అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతులకు మేలుచేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. గడ్డితింటూ ప్రజా పాలన చేస్తున్నారా..? లేదుకదా.అన్నమే కదా తింటుంది ముఖ్యమంత్రి అంటూ మాజీ బిఆర్ఎస్ ఎంఎల్ఏ, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రాష్ట్రంలో అన్నంతినే వారు చేసే పాలన కరువయ్యిందన్నారు. పోలీసు అధికారుల అధికార టార్చర్ భరించలేక సాటి పోలీసులు ఆత్మార్పణలు చేసుకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. అందుకు నిరసనగా ఎప్పుడు రోడ్డెక్కని పోలీస్ కుటుంభ సభ్యులు రోడ్డెక్కి న్యాయం కావాలని పోరాటాలు చేసకునే దౌర్భాగ్య పరిస్థితి గడిచిన పదేళ్ళ బంగారు తెలంగాణ పాలనలో ప్రజలు ఎప్పుడూ చూడలేదన్నారు. పైగా మహిళలని కూడా చూడకుండా తోటి పోలీస్ ఉద్యోగులచే అక్రమంగా అరెస్ట్లు చేపించడం సిగ్గుచేటన్నారు. పామాయిల్ సాగు విషయానికి వస్తే తొలుత ఆనాటి తెలుగు ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పరిచయం చేశారని , ఈ విషయాన్ని ఈ ప్రాంత మంత్రులు వేదికలపై కూడా ఒప్పుకున్నారని తెలిపారు. అటు తర్వాత కెసిఆర్ పాలనలో ఈ మండలానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి అధునాతన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేసింది, ఎంఎల్ఏ గా ఉన్న తాను మాత్రమే అన్నారు. ఒక ప్రక్కన అమలుకు నోచుకోని, అలివిగానీ హామీలను ఎన్నికల సమయంలో గుమ్మరించి , ప్రజలను ఓట్లకోసం ,సీట్లకోసం మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను ప్రక్కదారి పట్టించడానికే మూసీ సుందరీకరణ పేరుతో నివాసీయులను ఇబ్బంధులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఒక ఇంటిని నిలబెట్టడం చాలా ఖష్టం. దానిని కెసిఆర్ చేస్తే, ఇంటిని కూల్చడం మాత్రం నేటి ముఖ్యమంత్రి రేవంత్ చేస్తున్నారని విమర్శించారు. ఇంటిని పోగొట్టుకున్న బాదితుల గోడు రేవంత్‌కు ఏమి తెలుసునన్నారు. అభివృద్ధి చేయడం చేతకాక పోతే తెలుసుకోవాలే తప్ప , హైడ్రా ల పేరుతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు. ఎప్పుడూ లేని విధంగా రేవు పార్టీల పై దాడులు, మధ్యం ప్రియులకు నిబంధనలు వంటి చౌకబారు నిబంధనలతో పోలీస్ అధికారుల అమూల్యమైన సమయాన్ని వృధాచేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో ఏ ప్రభుత్వంలో రేవు పార్టీలు, ఫ్యామిలీ పార్టీలు జరగలేదా ...? అని ప్రశ్నించారు.ప్రశ్నించిన వాడిపై పోలీస్ కేసులు పెట్టుకుంటూ పోతుంటే ఎంతమందిని హింసిస్తారన్నారు. స్థానికంగా ఉన్న ఎంఎల్ఏ కు కనీసం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం చేతకాకపోతే , గతంలో నా హయాంలో తీసుకువచ్చిన నిధులతోనైనా పట్టణాల్లో, నియోజకవర్గ కేంద్రాలలో అభివృద్ది చేసి చూపించమన్నారు. సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయంటే అందుకు కారణం ఎంఎల్ఏ కాదా..? అని ప్రశ్నించారు. ములకలపల్లి మండలంలో తాళ్ళ వాగుపై వంతెన నిర్మాణ పనులు ఆగడానికి కారణం ఎంఎల్ఏ కాదా..? అన్నారు. గిరిజనుల అవసరాలను తీర్చలేని ఎంఎల్ఏ జారె , ప్రశ్నించే ఆదివాసీ గిరిజనులపై అక్రమ కేసులు ఎలా పెట్టిస్తారని ప్రశ్నించారు. రేపటి రోజులలో ఏ ఎన్నికలైనా ఓటు అడగాలంటే సిగ్గ ఉండాలన్నారు. అభివృద్ధి చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నామే తప్ప , అభివృద్ధి చేసే వారికి అడ్డుపడటం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీనివాసరావు. రాజు, రూపా రాంబాబు, పసుమర్తి వీరేశ్వరరావు తదితరులున్నారు.

# చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్


## జిల్లాకు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్, సిసిఎస్

## 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

అర్హత గల చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. ఆల్‌ఇండియా సర్వీసెస్,సెంట్రల్ సివిల్ సర్వీసెస్ 2024 అధికారులకు తెలంగాణ డా.మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్‌లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన అధికారులతో కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. జిల్లాలో విద్య, వైద్యపరంగా తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్య ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపెంపుకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు. మధ్యాహ్న బోజనం, అధికారుల పర్యవేక్షణ గురించి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు, ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న తీరును వివరించారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏ ఆశీస్తున్నది నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్‌కు జిల్లాకు వచ్చిన ఆల్ ఇండియా సర్వీసెస్ సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం ఈనెల 21 నుండి 28 వరకు 8రోజుల పాటు జిల్లాలో క్షేత్ర పరిశీలన చేసినట్లు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి తమ పరిశీలనలో ఎదురైనా అనుభవాలను కలెక్టర్‌తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్త కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జెడ్పిసిఈవో దీక్షారైనా, ఎంసిహెచ్‌ఆర్డి ప్రాంతియ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

*ఖమ్మం రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

మండలంలోని ఏదులాపురం పంచాయతీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డుకు చెందిన బి.రమణకు రూ.30వేలు, సత్యనారాయణపురానికి చెందిన అనుముల పట్టాబిరెడ్డికి రూ.42,500విలువ గల సీఎఆంర్‌ఎఫ్



చెక్కులు మంజూరయ్యాయి. వీటిని అక్కడి స్థానిక సిపిఐ పాఈర్ట ఆధ్వర్యంలో సోమవారం లబ్దిదారులకు అందజేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులకోసం సిపిఐ పార్టీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్ర పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సిఫారసు ద్వారా వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి,జిల్లా సమితి సభ్యులు



బానోతు రామకోటి, జిల్లా రైతు సంఘం నాయకులు గుడాబాబురెడ్డి, సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, వెన్నం భాస్కరరావు, కొనకటి రామకృష్ణారెడ్డి, మిరియాల నరుణ్‌తేజ్, బుద్ది రామకృష్ణ, బుద్ది నాగేశ్వరరావు, చిదుముల బాబురెడ్డి, కొలిచలం వెంకటరమణ, మామిళ్ల వెంకటరెడ్డి, మామిడి సత్యం, నందిపాటి బ్రహ్మచారి,బియ్యాలరాజు, పానమాకుల కృపాకర్, నరసింహారావు, మలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పశుగణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

## 21వ అఖిల భారత పశుగణన వివరాల నమోదు

## గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

జిల్లాలో పశుగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 21వ అఖిల భారత పశుగణన 2024 గోడప్రతులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్ధిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకమని, పశుగణనను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల పశువుల వివరాలను సేకరించి పశుగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పిసిఈవో, దీక్షారైనా, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా.వేణుమనోహర్, డిఆర్వో రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# కార్పొరేటర్ మలీదు జగన్ భౌతికకాయాన్ని సందర్శించిన మంత్రి తుమ్మల

## సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో సందర్శించి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల

## కన్నీటి పర్యంతం అయిన మంత్రి తుమ్మల

*ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ ఆకాల మరణం ఎంతో బాధ కలిగించిందని మంత్రి తుమ్మల కన్నీటి పర్యంతం అయ్యారు. తన గెలుపుకోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి జగన్ అన్నారు. జగన్ సేవలు మరువలేనివని డివిజన్‌లో ప్రజాసమస్యలపై జగన్ నిత్యం పనిచేసేవాడు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే నాయకున్ని కోల్పోయామని జగన్ కుటుంబ సభ్యులకు మంత్రి తుమ్మల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# మంత్రి పొంగులేటికి చింతనిప్పు కృష్ణచైతన్య జన్మదిన శుభాకాంక్షలు

## అన్న క్యాంటీన్ ద్వారా 500మందికి అన్నదానం

*ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైద్రాబాద్‌లోని మినిస్టర్స్ క్వాటర్స్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య పుష్పగుచ్ఛం అందించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అదే విధగా కృష్ణ చైతన్య ఖమ్మం నగరంలోని కాల్వోడ్డులో అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది కిషోర్‌రెడ్డి, బొజెడ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్ఐ రాజ్ కుమార్

పినపాక, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని ఇ.బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ సిబ్బందితో కలిసి ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు కూడలిలో సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు లేని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుతుపున్న వారికి జరిమానాలు విధించారు. అదేవిధంగా వాహనదారుల తప్పనిసరిగా ధ్రువపత్రాలు ఎప్పుడూ వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

పినపాక, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల కమిటీ, వీరాభిమాని ఉడుముల రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం పార్టీ మండలాధ్యక్షులు రామనాథం, సీనియర్ నాయకులు, పొంగులేటి వీరాభిమానులు మండల పరిధిలోని సీతంపేట, చింతల బయ్యారం గ్రామాల్లో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో పొంగులేటి 59వ జన్మదిన వేడుకల సందర్భంగా 59 కిలోల కేక్ కార్యకర్తలు, అభిమానుల మధ్య కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో ముఖనయ భూమిక పోషించి అశేష గొప్ప వ్యక్తిగా పొంగులేటి నిలుస్తారని అన్నారు. ప్రజా నాయకుడు మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉడుమల రవీందర్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, తోలెం కళ్యాణి, గీత సాయిబాబు, లింగారెడ్డి, ఆరె నవీన్, బందారు సాంబశివరావు, శ్రీను, యువజన నాయకులు కొర్స ఆనంద్, మాజీ సర్పంచ్ కొరసా కృష్ణంరాజు, మల్లయ్య, కొండేరు పుల్లయ్య, తోలెం అర్జున్, యాలం బుచ్చిబాబు, కొండేరు సందీప్, భద్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎలు వెంటనే ప్రకటించాలి

### యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ

పినపాక, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)

ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డిఎలు వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ కోరారు. నిత్యావసర ధరలు పెరుగుతున్న తరుణంలో తమకు ఇవ్వాల్సిన కరువు భత్యం ప్రకటించాలన్నారు. అదేవిధంగా 2025 మార్చిలో జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటు నమోదుకు నవంబర్ 6 ఆఖరు తేదీ కావడంతో ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, పూర్వ ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్‌రావు, కోశాధికారి కాంతారావు, మండల బాధ్యులు హనుమంతరావు పాల్గొన్నారు.



# నాగేశ్వరరావుని అతి దుర్మార్గంగా హత్య చేశారు

**సీతారాం ఏచూరి లేకపోతే ఇండియా కూటమి లేదన్నారు**

**కాంగ్రెస్ ఉడత ఊపులకు భయపడేది లేదు**

**గ్రామంలో సిపిఎం శ్రేణులు భారీ ర్యాలీ**

**ఎన్నికల హామీలు అమలు చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

బోనకల్, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)

ఎర్రబోయిన నాగేశ్వరరావుని కాంగ్రెస్ గూండాలు అతికిరాతకంగా హత్య చేశారని సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి లేకపోతే దేశంలో ఇండియా కూటమి ఏర్పడేది కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారని ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకుని ప్రవర్తించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో సిపిఎం యువ నాయకుడు, అమరజీవి ఎర్రబోయిన నాగేశ్వరావు ప్రథమ వర్ధంతి సభ గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు ఏడునూతల లక్ష్మణ్‌రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత ఎర్రబోయిన నాగేశ్వరావు చిత్రపటానికి తమ్మినేని వీరభద్రం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో నాగేశ్వరావు వర్ధంతి సభకు పోలీసుల అనుమతి ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనన్నారు. పోలీసుల నిష్పక్షపాతంగా వ్యవహరించాలని లేకపోతే ఆంధ్రాలో ఐపిఎస్ అధికారులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. కొంతమంది పోలీసుల కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నారని, ఇది తాము సహించబోమని ఒకవేళ అంతప్రేమ ఉంటే పోలీసు చొక్కా తీసివేసి పని చేసుకోవాలని సూచించారు. లేదా తామే ఆ చొక్కాలని విప్పిస్తామని స్పష్టం చేశారు. ఎర్రబోయిన



నాగేశ్వరరావుని కమ్యూనిస్టులు ఉన్నంత కాలం గుర్తుంచుకుంటారన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన మంచి కార్యకర్త నాగేశ్వరరావు అని కొనియాడారు. ఎర్రజెండా పాట ఎక్కడ వినపడితే అక్కడ ఆ పాటకు అనుకూలంగా డ్యాన్సు చేస్తారంటే ఎర్రజెండా అంటే ఇంత ఇష్టమో అర్థమవుతుందన్నారు. నాగేశ్వరావు త్యాగాలు వృథా కావని, ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొంతమంది కష్టాలను తట్టుకోలేక పార్టీ మారుతున్నారని, అటువంటి పరిస్థితుల్లో కూడా నాగేశ్వరావు తన ప్రాణ త్యాగానికైనా సిద్ధపడ్డాడే తప్ప పార్టీ మారలేదన్నారు. ఈ స్పూర్తి ప్రతి కార్యకర్తలో రగడ పుట్టించాలన్నారు. ఇది నిజమైన కార్యకర్త లక్ష్యం అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ నాయకులు వెలికి వేషాలు మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ మల్లు భట్టి విక్రమార్క తమతో మాట్లాడారని అందుకోసం ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చామని ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. తమకు అధికారం ఉందని, తమ ఇష్టం వచ్చినట్లు చేస్తామని అంటే తాము మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేశామని ప్రకటించుకోవడం హాస్యాస్పదమన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చితే చూస్తూ ఊరుకోబోమన్నారు.

**చైన్ దొంగలు, గేదెల దొంగలు జాగ్రత్త : బండి రమేష్**

చైన్‌దొంగలు, గేదెల దొంగలు జాగ్రత్తగా ఉండాలంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు హెచ్చరించారు. నాగేశ్వరావు వర్ధంతి సభలో వారు మాట్లాడారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, బివికె. ట్రస్ట్ చైర్మన్ ఎనిగళ్ల శ్రీనివాసరావు, ఐలూ రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరవు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ, నాయకులు కారంగుల చంద్రయ్య, మాదినేని వీరభద్రరావు, జొన్నలగడ్డ సునీత, నల్లమోతు వాణి, తయారమ్మ లక్ష్మణ్, పొన్నం రాంబాబు, కోట కాటయ్య, పసుపులేటి నరేష్, పలువురు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**తమ్మినేని ఘన స్వాగతం**

ఎర్రబోయిన నాగేశ్వరావు వర్ధంతి సభలో పాల్గొనడానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికి గ్రామ శివారులో సిపిఎం నాయకులు, శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పొలిమేరలో పూలవర్షంతో స్వాగతం పలికారు. ర్యాలీగా నాగేశ్వరావు ఇంటి వరకు వెళ్లారు. నాగేశ్వరావు చిత్రపటానికి వీరభద్రం, బండి రమేష్, పొన్నం వెంకటేశ్వరావు, చింతల చెరువు కోటేశ్వరావు, దొండపాటి నాగేశ్వరావు, మండల కమిటీ సభ్యులు తదితరులు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అక్కడి నుంచి నాగేశ్వరావు స్థూపం వరకు ర్యాలీగా వెళ్లారు. స్థూపానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకులు మాదినేని నారాయణ ఆవిష్కరించారు. మహిళలు ఎర్ర చీరలు ధరించి పురుషులు ఎర్ర చొక్కాలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఎర్రబోయిన నాగేశ్వరావు నినాదాలతో గ్రామం హోరెత్తింది.

## మునగ తోటల పెంపకంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమం

### -మునగ పంట ద్వారా రైతులకు కూలీలకు ఆర్థికంగా లబ్ధి

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బూర్గం పహాడ్ మండలంలోని 18 గ్రామ పంచాయ తీలో సోమవారం నుండి ఈనెల 30వ తేదీ వరకు మునగ తోటల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా సోమవారం మోరంపల్లి బంజర్, పినపాక పట్టినగర్, అంజనాపురం, నకిరిపేట, టేకులచెరువు, ఇరవెండి, మోతె గ్రామ పంచాయతీల్లో రైతులకు మునగతోటల పెంపకంపై మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రైతులు, కూలీలకు మునగ తోటల పెంపకం ద్వారా చేకూరే ఆర్థిక లబ్ధి గురించి వివరించారు. ఉపాధి హామీ ద్వారా మునగ మొక్కలు పెంచుకునే రైతులకు ఒక ఎకరానికి కూలీల ఖర్చు రూపంలో రూ.76,866, సామాగ్రి ఖర్చుల రూపంలో రూ.34,500 మొత్తంగా రూ.1,11,366 లబ్ధి పొందుతారని తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునగ పంట ద్వారా లాభాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్, ఏపీఎం నాగార్జున, ఏపీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, ఈసీ వెంకట్, ఏఈవోలు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మూల ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

### -కొండా చరణ్

చర్ల, (ప్రభాతవార్త) ::

ఛత్తీస్‌ఘడ్ నుంచి ఎన్నో యేండ్ల క్రితం వలస వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవిస్తున్న మూల ఆదివాసీలకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ప్రజాపంథ పార్టీ డివిజన్ నాయకులు కొండా చరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆదివాసీ సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వలస వచ్చిన ఆదివాసీలు గిరిజనులు కాదని, వారికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపివేయడం అన్యాయమని అన్నారు. ఆదివాసీ విద్యార్థులు ఎందరో ఉన్నత చదువులు చదివి కులం సర్టిఫికేట్ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇక్కడే పుట్టి, ఇక్కడే విద్యబుద్ధులు నేర్చుకున్న వారికి సర్టిఫికేట్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ప్రభుత్వం స్పందించి మూల ఆదివాసీలకు అవసరమైన సర్టిఫికెట్లను మంజూరు చేయాలని, లేదంటే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగా ఆంద్రయ్య, మిడియం రామయ్య, ఎలకం రామయ్య, కుర్సం గణపతి, వెంకటేష్, మడకం బాబురావు, బాయమ్మ, జోగయ్య, లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక, కరకగూడెం, బూర్గంపాడు, అశ్వాపురం కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



*కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

కామేపల్లి్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి కేక్ కట్ చేసిస్వీట్లు పంపిణీ చేశారు. మంత్రి శ్రీనివాసరెడ్డి అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నడుచుకోవాలని, సంక్షేమ పథకాలను ఇంటింటికి అందజేయాలని కోరారు.మంత్రి శ్రీనివాసరెడ్డి మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని కోరారు . గోపాల్‌రెడ్డిని పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులుశాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ,మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్‌నాయక్,దొడ్డ వేణు, కాంగ్రెస్ నాయకులు దొడ్డిగర్ల సుందరం, రాయల లక్ష్మయ్య, అజ్మీర పాపియా, అరెం రవి, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, కొర్ర రాములు, అజ్మీర శివ, అజ్మీర కృష్ణ, భూక్యా సీతారాములు, జర్పుల రాజేష్, మాలోత్ బావుసింగ్, నల్లమోతు వెంకటనర్సయ్య, బి.అనురాధ, ముక్తి సాంబశివరావు, భూక్యా సుమన్ నాయక్, చామంతుల విశ్వనాథం, కిన్నెర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతోజు నాగేశ్వరరావుకు లీడర్‌షిప్ సర్టిఫికెట్



*వైరా, అక్టోబర్28,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ జిల్లా 320 హైదరాబాద్‌లో వేటల్ హోటల్‌లో రీజనల్ లయన్స్ లీడర్‌షిప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ మూడు రోజులపాటు వర్క్‌షాప్‌లో కొత్త ఆలోచనలు స్వయంగా నిర్ణయాలు సమాజానికి జీవితానికి ఉపయోగపడే అంశాల గురించి వర్క్‌షాప్ నిర్వహించారు. మూడు రోజులు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో చింతోజునాగేశ్వరరావు శిక్షణ పొందారు. వర్క్‌షాప్‌లో 2024-25 సంవత్సరానికి గాను రీజనల్ లీడర్‌షిప్ సర్టిఫికెట్ జిల్లా 320ఈ నుండి ఖమ్మం జిల్లా వైరా క్లబ్ నుండి వర్క్‌షాప్‌లో శిక్షణ పొందిన మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ లయన్ చింతోజు నాగేశ్వరరావు, మల్లిపుట్ 320 మల్లిపుట్ లీడర్స్ చేతుల మీదుగా లీడర్‌షిప్ సర్టిఫికెట్‌ను సోమవారం అందుకున్నారు. నాగేశ్వరరావును లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, జిఎస్టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, చెరుకూరి శ్రీనివాసరావు, హనుమాయమ్మ, కొల్ల రాంబాబు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, పులి కృష్ణార్జునరావు, ఏడునూతల బుచ్చిరామారావు తదితరులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంతో వ్యక్తి మృతి

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని తోలం రామయ్య గుంపు వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బోడు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.... ఇల్లందు మండలంలోని పోలారం భద్రుతండాకు చెందిన బానోత్ గణేష్ (28) తన నాయనమ్మతో కలిసి శేవిరితో కలిసి బైక్‌పై వస్తుండగా దమ్మపేటకు చెందిన టాటా ఏసీ ట్రాలీ వాహనం టేకులపల్లి మండలంలోని తోలం రామయ్య గుంపు వద్ద ఎదురెదురుగా ఢీకొట్టడంతో గణేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. శేవిరికి తీవ్ర గాయాల అవడంతో అసుపత్రికి తరలించారు. బోడు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సులానగర్ పీహేచ్‌సీలో సమయపాలన పాటించాలి

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని సులానగర్ పీహేచ్‌లో సిబ్బంది సమయపాలన పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇమ్యూనేషన్ అధికారి డాక్టర్ బాలాజీ తెలిపారు. ఈ మేరకు సులానగర్ పీహేచ్‌సీను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హస్పిటల్‌లోని రికార్డులను పరిశీలించి,సిబ్బంది సూచనలు ఇచ్చారు. పీహేచ్‌సీలో వాక్సిన్ సరిపడా వస్తున్నయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో విష జర్వలకు సంభందించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో మండల వైద్యాధికారి దీనేష్, ఆయుష్ వైద్యాధికారి విజయ, సులానగర్ పీహేచ్‌సీ సిబ్బంది పార్వతి, చంద్రకళ, దేవా,విజయ, కౌసల్యసింగ్, రవికుమార్, నాగలక్ష్మీ, కిరణ్ ,కుమారి, హారిక, రాజు పాల్గొన్నారు.

## శ్రీనీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మణుగూరు శ్రీనీలకంఠేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణంలో కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధాశ్రమం, బాలవెలుగు పాఠశాలల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కరివేద వెంకటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, సాయి, ముప్పారపు రామారావు, ఎస్కే.బాజీ, పి.శ్రీను, ఎం.సత్యనారాయణ, ప్రశాంత్, రాము, హైమద్, శ్రీనివాస్, సూర రాజు, సుధాకర్, లింగాల వెంకట్, బాబ్‌జానీ, వెంకటేష్, లోకేష్, సాయిచౌదరి, సతీష్, గిరీష్, లవకుమార్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## షాపుల్లో పనిచేస్తున్న వర్కర్లకు కనీసవేతన హక్కు కల్పించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*

మణుగూరు ప్రాంతంలో వివిధ షాపింగ్‌మాల్స్, వాణిజ్యవాపార ఖార్కానాల్లో పనిచేస్తున్న వర్కర్లకు పనివేళల్లో వారాంతపు సెలవు జీవో ప్రకారం కనీసవేతనం, చట్టబద్ద హక్కులు కల్పించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు లేబర్ ఆఫీసర్ బి.నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అందజేసే అన్నిపథకాలను షాపింగ్‌మాల్స్, వివిధ వాపారవాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న వర్కర్లకు వర్తింపజేయాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*

వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ పరిధిలోని హైస్కూల్ ఆపైస్థాయిలో పనిచేస్తున్న టీచర్లు అందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో నిర్వహించిన యూటీఎఫ్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చేనెల 6వ తేదీలోపు టీచర్లు ఓటు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరాహుస్సేన్, బాలసాని రాంబాబు, బి.భాస్కర్, తోట విజయలక్ష్మి, బి.ఐలయ్య, వెంకన్న, భీముడు తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం

*ఇల్లందు, ప్రభాతవార్త అక్టోబర్ 28:*



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28:*

టేకులపల్లి మండల కేంద్రంలోని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంప్ కార్యాలయంలో సోమవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ మేరకు టేకులపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేట్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. అనంతరం మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, దేవానాయక్, రెడ్యానాయక్, మధురెడ్డి, మూడ్ సంజయ్, సర్దార్, బోడ మంగీలాల్, బండ్ల రజిని. ఈది గణేష్, బోడ సరిత, హన్మంతు, పోషాలు, భూక్య చంద్రకళ, యూడ్ గణేష్, సుధాకర్, సేవ్య, పూర్ణ, భద్రు, బన్సిలాల్, లక్కినేని శ్యామ్, లక్ష్మయ్య, వెంకన్న, శంకర్, కృష్ణయ్య పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.



## బోడు పరిసర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28:*

టేకులపల్లి మండలంలోని బోడు మూరుమూల గ్రామాలకు కొత్తగూడెం



ఆర్టీసీ డిపో బస్సు సౌకర్యం కల్పించింది. టేకులపల్లి మండల కేంద్రం నుంచి బోడు, రామకృష్ణాపురం వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు డీపో మేనేజర్ మలకం దేవేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెంలో ఉదయం 7:15 జయలుదేరి బోడు మీదుగా రామకృష్ణాపురంకి ఉదయం 8:30కి వెళ్తుందని అన్నారు. రామకృష్ణాపురం నుంచి కోత్తగూడెం చేరుకుంటుదని అన్నారు. సాయంత్రం కొత్తగూడెం నుంచి 4:15కి బయలుదేరి 5:25 చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని ట్రీప్‌లు వేస్తామని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆర్టీసీని ఆదరిస్తే ప్రయానికులకు బస్సులు నడుపుతామని అన్నారు. బోడు బస్సు సౌకర్యం రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎఐపికెఎస్ ఆధ్వర్యంలో ధర్నా



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

రైతాంగ సమస్యలపై పగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా మండల కమిటీ ఆద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభాకర్, కల్లన్నలు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ పంటలన్నింటికి స్వామినాథన్ కమీషన్ సిఫారుసు మేరకు కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. దళారు దోపిడి అరికట్టాలని తేమ పేరుతో పంటల ధరలు తగ్గ్గించరాదన్నారు. అకాల వర్షాలతో తడిచిన పంటలను ఎంఎస్పి ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతురుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షలు ఇవ్వాలని, రైతుభరోసా రూ.15వేలు రైతులు ఖాతాల్లో జమచేయాలని, అన్ని పంటలకు రూ.500ల బోనస్ చెల్లించాలని, 58సంవత్సరాలు నిండిన రైతుకు, వ్యవసాయ కార్మికులకు రూ.10వేల పింఛను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, లక్ష్మణరావు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తోగ్గూడెం క్వారీలపై చర్యలు తీసుకోవాలి



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*

జిల్లా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివ నాయక్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ పీవోకు తోగ్గూడెం అక్రమ మైనింగ్‌పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించారు. పాల్వంచ మండలం తోగ్గూడెం పంచాయతీ పరిధిలోని 1/70, పీసా చట్టాలు తుంగలో తొక్కి గిరిజనేతరులు లబ్ది చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ యజమానులు పెద్ద పెద్ద బాంబులతో బ్లాస్టింగ్‌లను నిర్వహిస్తున్నారని, వాటి వల్ల వచ్చే కాలుష్యం, ధూళితో రోగాల బారిన పడుతున్నారని అన్నారు. పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ధరావత్ కృష్ణ నాయక్, సంతోష్ నాయక్, జర్పుల పరమేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లు పాల్గొన్నారు.

## మధిర ఎర్రుపాలెంలలో రైళ్ల హాల్ట్ కల్పించండి - రైల్వే జీఎంకు తాండ్ర వినతి

*మధిర అక్టోబర్ 28, ప్రభాతవార్త :*



ఖమ్మం పార్లమెంటు పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే స్టేషన్లలో రైళ్ల హాల్ట్‌ను కల్పించాలని కోరుతూ దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌ను కలిసి బీజెపి నేత తాండ్ర వినోద్ రావు వినతిపత్రం అందజే శారు. మధిర రైల్వే స్టేషన్లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌ను, తెలంగాణ చిన్న తిరుపలతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం సమీపంలోని ఎర్రుపాలెం రైల్వే స్టేషన్లో శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు స్టాపును కల్పించాలని ఆయన కోరారు. రెండు స్టేషన్ల పరిధిలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు మండలాలకు చెందిన వందలాదిమంది నిత్యం సికింద్రాబాద్ విజయవాడ మీదుగా చెన్నై తిరుపతి ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని ఆయన జీఎంకు వివరించారు. పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్ల లో రైలు వినియోగదారుల ప్రయోజనాల కోసం రైల్వే శాఖ ప్రశంసరీయమైన సేవలను అందిస్తోంది. అయితే, ఈ ప్రాతంలో రైలు సేవలను మరింత పటిష్టం చేసేందుకు కింది ఫిర్యాదులను పరిశీలించాలని రైల్వే జీఎంకు వివరించారు. అలాగే ఖమ్మం రైల్వే స్టేషన్ మామిళ్లగూడెం వైపు ప్లాట్‌ఫారమ్ నెం.1 వైపు నిష్క్రమణ/ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకుగాను సానుకూలంగా స్పందించిన దక్షిణమధ్య రైల్వే జీఎం తప్పకుండా ఈ అంశాలపై పరిశీలిస్తానని హామీ ఇచ్చారని తాండ్ర వినోద్‌రావు తెలిపారు.

## రైతాంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




*దమ్మపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎఐపికెఎస్ కార్యదర్శి పండూరి వీరబాబు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం పండూరి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన అన్ని పంటలకు ప్రతీ క్వింటాకు రూ.500ల బోనస్ ఇస్తానన్న హామీని అమలు చేయాలన్నారు. రైతు పండించిన పంటలను దళారీల ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలచే కొనుగోలు చేయాలని, రూ.2లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతుభరోసా ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అమర్లపూడి రాము, నాగరాజు, అనిల్‌కుమార్, నాగమణి, ముక్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



*దమ్మపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

మండలంలోని గండుగుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫ్యాడ్స్ వితరణ



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని నారాయణపురం హైస్కూల్‌లో విద్యార్థులకు పెన్నులు,ఫ్యాడ్స్ పంపిణీ చేశారు. మడకం ఆంధ్రయ్య(వీర్రాజు) విద్యార్థులకు సోమవారం వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల సందీప్‌కుమార్, చందా సతీష్, రామారావు, సత్యవతి, సుబ్బారావు, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

*చింతకాని అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. పార్టీ నాయకుడు ఎల్లంపల్లి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచినారు. మహిళలకు జాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పొంగులేటి అభిమానులు వచ్చారు. అంబటి శాంతయ్య, తన్నీరు చిన్నబ్బాయి, ఎల్లంపల్లి అప్పారావు, నెల్లూరి రమేష్, జొన్నలగడ్డ సందీప్‌రెడ్డి , జింజుపల్లి నారాయణ, కంభం శేషయ్య, అమరబోయిన నాగరాజు, ఏసు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,28,ప్రభాతవార్త*

;తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో మందలపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిరినేని వెంకయ్య అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకు పంచారు. ఈకార్యక్రమంలో అడపా రాంబాబు, దారా రంగారావు, మంత్రి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 28 ప్రభాతవార్త :*

స్థానిక మండలంలో రాష్ట్ర గృహనిర్మాణ, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను వైభవంగా సోమవారం జరిపారు. కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబా బు, కక్కిరాల రమేష్, చామర్తి గోపిశాస్త్రి ఆధ్వర్యంలో స్థానిక రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. గండుగలపల్లిలో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సీనియర్ కోటగిరి సత్యంబాబు, కెవి సత్యనారాయణ, ఎర్రా వసంతరావు, ముష్టిబండలో రావు గంగాధర రావు, పండుబాబు ఆధ్వర్యంలో, నాచారంలో యరగొర్ల రాధాకృష్ణ, మొద్దులగూడెంలో బచ్చు సత్యనారా యణ, దొడ్డా సత్యం,దొడ్డా భాస్కరరావు, పట్వారిగూడెం లో వాసం శ్రీనివాసరావు, మల్కారంలో శ్రీరాముల ప్రసాద్,రమేష్ , మహిళా కాంగ్రెస్ నాయకులు, దిశకమిటీ సభ్యులు ఏసుమణి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## ఖాకీలపై అసంతృప్తి వ్యక్తపరిచిన మంత్రి తుమ్మల

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 28 ప్రభాతవార్త :*



మండల పరిదిలోని గండుగులపల్లి మంత్రి తుమ్మల నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ ఎస్సై పై తుమ్మల అసహనం వ్యక్తం ఛేశారు. మండలంలో ఖాకీలు కొందరికి మాత్రమే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, అది సరైందికాదన్నారు. పద్ధతి మార్చుకోక పోతే వ్యక్తిగతంగా మాట్లాడాల్సి వస్తుందని సున్నితంగా మందలించినట్లు సమాచారం. స్టేషన్ కు వచ్చిన సామాన్య ప్రజలను అనేకవిధాలుగా ఇబ్బంధులకు గురిచేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులు మేరకు మంత్రి తుమ్మల అసహనం వ్యక్తం చేసి ఉండవచ్చునని అక్కడికి వచ్చిన కొందరు అధికారులు, ప్రజలు చర్చించుకున్నారు. ఈ వ్యాఖ్యలతో చర్చలు జరుగుతున్నాయి.

# జనహృదయనేత శ్రీనన్నకు నిండా నూరేళ్ళు ఆయుషు ఇవ్వాలి...

## ఇమ్మడి ఆధ్వర్యంలో శ్రీనన్న జన్మదిన వేడుకలు

**కారేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** జనహృదయనేత రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి నిండా నూరేళ్ళ ఆయుష్ ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పలువురు నేతలు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు అభిమానులు, నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. నేతలు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా బారీగా అన్నదానం నిర్వహించారు. అనంతరం జిల్లా నాయకులు ఇమనమడి తిరుపతిరావు పలువురు నేతలు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది సహాయ సహాకారాలు అందిస్తూ ప్రజల హృదయాలోల్ల కొలువుదీరిన వ్యక్తి అని



కొనియాడారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆయన చేసే ప్రతి పని విజయవంతం కావాలని భగవంతుని ప్రార్థిస్తూ శ్రీనన్న పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నాడు. ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తూ వైద్య, విద్యా రంగాల్లో పలువురికి సహాయ సహాకారాలు అందిస్తూ ప్రజాభిమానం చూరగొన్న శ్రీనన్న అందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ



ఎంపీపీ బానోతు దేవులా నాయక్, అడ్డగోడ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటి చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి నాయక్, మాదారం మాజీ గ్రామ సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మల్లెల నాగేశ్వరరావు, మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, తోటకూరి శ్రీనివాసరావు, వాంకుడోత్ గోపాల్‌నాయక్, యాకూబ్ అలీ, దేగల ఉపేందర్, కురసా సత్యనారాయణ, నాగళ్ళ జగన్, తాజుద్దీన్ కాదన్న రామారావు, సైదులు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఘనంగా శ్రీనన్న పుట్టినరోజు వేడుకలు





**కారేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** సింగరేణి మండలం పొలంపల్లిన్ల గ్రామ పంచాయితీలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహాకారంతో దారావత్ హేమలత, పీఎసీఆర్ యూత్ అధ్యక్షులు జర్పల ధోనినాయక్, కాంగ్రెస్ నాయకులు, యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 15 నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, గ్రామంలోని పొలంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, అంగన్వాడీ విద్యార్థులకు బిస్కెట్, పెన్నులు ఆట వస్తువులు, వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గ్రామ సెంటర్ వందలాది ప్రజల సంక్షేమ భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన సేవ కార్యక్రమాలను ప్రజలకు గురునత చేశారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, వారి అభివృద్ధిలో తాము కూడా సేవ చేయడానికి ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ నవీన్, గుగులోత్ లక్ష్మణ్, లకావత్ రమేష్, పండు, గుగులోత్ సర్వన్, దారావత్ వీరన్న, వాంకుడోత్ ప్రేమ్‌కుమార్, బాదావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి క్వింటాకు రూ. 10వేలు చెల్లించాలి

**కారేపల్లి,అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టపడి పండించిన కనీస మద్దతు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నేడు ఏర్పడిందని పత్తి క్వింటాలకు రూ. 10వేలు చెల్లించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరేలిన్ల కృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం కార్యకర్తలు నేతలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కారేపల్లి ప్రధాన వీధిలో కళాకారులతో నృత్య ప్రదర్శన చేస్తూ కారేపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర నేత కృష్ణ మాట్లాడుతూ... అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిణామాలు చూస్తున్నామన్నారు. ప్రభుత్వాలు రైతే రాజు, రైతే ఈ దేశానికి వెన్నెముక అని అంటున్నాయి. కానీ ఆదరణలో రైతుల అభివృద్ధికి వ్యవసాయ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 10నెలల కాలం



దాటిన 100రోజుల్లో 6గ్యారంటీ హామీలు అమలు చేస్తామని చెప్పి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రూ. 2లక్షల రుణమాఫీ తక్షణం అమలు చేస్తామని చెప్పి ఆగస్టు నెల దాకా పొడిగించి నేటికి పూర్తిగా అమలు చేయలేదన్నారు. రుణమాఫీ కాక రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇంకా రుణమాఫీ కోసం వ్యవసాయ అధికారుల చుట్టూ బ్యాంకుల చుట్టూన్న రైతులు తిరుగుతున్న దుస్థితి నెలకొందని ఆరోపించారు. అనేక కొర్రులు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టి పద్ధతిలోనే నేటికీ ప్రభుత్వం ఉందని కౌలు రైతులను అదుకోవడంలో విఫలం అయినట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి



సాయం డబ్బులు 2పంటల కాలం అయినా నేటికి రైతులకు ఇవ్వలేదని తెలిపారు. సమగ్ర వ్యవసాయ విధానం అమలు చేయడం లేదని అన్నారు. మిగిలిన దొడ్డు రకం ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదు. అన్నీ రకాల ధాన్యానికి బోనస్ ఇతర పంటలు మద్దతు ధరను కల్పించాలని ఖమ్మం జిల్లా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ఎండి నాయకులు పోలూరి శ్రీనివాసరావు, భూక్యా శివ నాయక్, బానోత్ రామ్‌సింగ్, ఓగూరు వెంకన్న, సరేష్ రాజు, నాగమణి, శిరీష, భీమ్‌రెడ్డి, గుర్రం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పసి పాప ప్రాణాలు కాపాడండి... ప్రాణాపాయ స్థితిలో చిట్టి... సహాయం కోసం ఎదురుచూపు...

**కొణిజర్ల, ,అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలో పల్లిపాడు గ్రామానికి చెందిన దాసరి చిట్టి హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్లాడుతుంది. పల్లిపాడు గ్రామానికి చెందిన దాసరి అబ్రహం, సౌజన్యల కుమార్తె దాసరి చిట్టి మెదడులో ఇన్‌ఫెక్షన్ తో బాధవ డుతూ హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చారు. కాగా పాప పరిస్థితి చాలా క్రిటిక





ల్‌గా ఉందని వెంటనే ఆపరేషన్ చేయించుకోవాలని ఆస్పత్రి వైద్యులు సూచించారు. దీంతో వారు ఆపరేషన్ ఖర్చులకు అయ్యే డబ్బు సమకూరుకోలేని పరిస్థితిలో ఉండటంతో దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఎవ్వరికి తోచినంత వారు సహాయం చేసి తన కూతురును కాపాడగలరని చిట్టితల్లి తండ్రులు కోరుతున్నారు. గత కొన్ని రోజుల కిందల పాప తండ్రి అబ్రహంకి కకూడా బ్రెయిన్ సర్జరీ జరిగింది. రూ. 4లక్షలు వరకూ ఖర్చు అయింది. మళ్ళీ వెంటనే పాపకు ఇలా జరగడంతో ఆ కుటుంబం బోరున రోధిస్తుంది. దాతలు ఎవరైనా ఉంటే 8464976876నెంబర్‌కు ఫోన్ పే ద్వారా గాని గూగుల్ పే ద్వారా గానీ తమ సహాయం పంపగలరని కోరుతున్నారు. పాప యందు దయ ఉంచి మీకుతోచిన సాయం చేయాలనిచిట్టి తల్లిదండ్రులు ప్రాథేయపడుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం: తమ్మినేని

**కొణిజర్ల,అక్టోబర్ 28,, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం పేర్కొన్నారు. మండల పరిధిలో గల చిన్నమునగాలలో సీపీఎం 9వ మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరైన తొలుత కమ్యూనిస్టు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించి అనంతరం మండల మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బీజేపీ పార్టీ గత పార్లమెంట్ ఎన్నికలలో కొందరి అవకాశవాద రాజకీయ నాయకుల మద్దతు కూడగట్టుకొని కొన ఊపిరితో అధికారంలోకి వచ్చినానని అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ వ్యక్తులతో చేతులు కలిసి దేశ సంపదను దోచి పెడుతున్నారని, గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా రైతులు, రైతు కూలీలు, కార్మికులు, అసంఘటిత రంగాలలో



పనిచేసునతన్న వారిని మోసం చేసిందని, ఇటు తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకత, కేసీఆర్ అహంకార కుటుంబ పాలనపై ప్రజలు విసుగెత్తి ప్రేమించడానికి తోడు 6గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, వెను వెంటనే ప్రభుత్వం దగ్గర ఖజానా లేదు. చేసేదేం లేదని చెప్పడం విడ్డూరమని, భద్రాచలం రాముల వారి సాక్షిగా ఆగస్టు 15కల్లా రూ. 2లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తానని ప్రమాణ చేసి, బ్యాంకులో ఉన్న మొత్తం అప్పు రూ. 31వేల కోట్లు ఉండగా అది నేటికి రూ. 18కోట్లు మాత్రమే జమ చేసి మిగతా రూ. 2లక్షలు పై ఉన్న రైతులు అప్పు చెల్లించకుండా ప్రభుత్వం వాయిదాలు వేస్తూ మాట తప్పడమే కాకుండా రైతుబంధు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ వంటి గత పథకాలకు నిదులు మంజూరు చేయకుండా మొండి చెయ్యి చూపడమే కాకుండా, 6గ్యారంటీల పేరుతో శక్తి లేని వాగ్దానాలు చేసి అమలు చేయకుండా ప్రజలకు మోసం చేసిందని దుయ్యభయపడ్డారు. దేశంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలకు వ్యతిరేకం తప్ప మొదలైందని, ఇటు తరుణంలో ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులు కీలకమైన పాత్ర పోషించాలని ఓట్లు సీట్ల వెనుకబడి ఉన్నా ప్రజలను సంఘటితం చేసి ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుండి కీలక భూమిక పోషించేది కమ్యూనిస్టులేనని గర్వంగా చెప్పవచ్చునని అన్నారు. ఇట్టి మండల మహాసభలో గ్రామాల నుండి ప్రజలు హాజరై ఎర్రజెండాలతో ప్రత్యేక ఆకర్షణగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, తాళ్ళపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, చింతనిప్పు నర్సింహారావు, కంపసాటి శివ, పలు గ్రామాల సీపీఎం శ్రేణులు, ప్రజలు హాజరైనారు.

## 30న అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడి పూజ
## మంత్రి తుమ్మలను ఆహ్వానించిన ఆలయ కమిటీ




*సత్తుపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణం, జేవీఆర్ పార్కు ఎదురుగా, వేంచేసి యున్న ఏక శిల పదునెట్టంబడి నిర్మితమైన శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయ 9వ వార్షికోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దోసపాటి అమర లింగేశ్వరరావు, బొంతు శ్రీనివాసరావు, చింతలపాటి సత్యనారాయణ, వందనపు సత్యనారాయణ, భీమిశెట్టి శ్రీనివాసరావు తదితర కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నుండి మూడు రోజుల పాటు దేవాలయంలో ఉదయం ఘనపతి హోమం, భక్తులు, స్వాములు స్వహస్తాలచే అయ్యప్ప స్వామికి అభిషేకాలు, అర్చనలు, విశేష హోమాలు, అంలకరణలు, దర్శన ఏర్పాట్లను కమిటీ ఆధ్వర్యంలో చేశారు. 30వ తేదీ బుధవారం జరిగే తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆయ్యప్ప స్వామివారి దేవాలయంలో మహా పడి పూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. గత ఏడాది ఈ మహాపడిపూజ సందర్భంగా సత్తుపల్లి పట్టణంతోపాటు చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు దాదాపు 4వేల మంది హాజరయ్యారని ఈ ఏడాది ఈ మహా పడిపూజ మహోత్సవానికి సత్తుపల్లి మండలం, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు 5 వేల మంది హాజరవుతున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు ద్రోణం రాజు మల్లిఖార్జున శర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దోసపాటి అమర లింగేశ్వరరావు, బొంతు శ్రీనివాసరావు, చింతలపాటి సత్యనారాయణ, వందనపు సత్యనారాయణ, భీమిశెట్టి శ్రీనివాసరావులు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి దేవాలయాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఈ వార్షికోత్సవ మహోత్సవానికి రాష్ట్ర, వ్యవసాయశాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని గండుగులపల్లిలోని వారి స్వగృహానికి వెళ్లి సోమవారం పై ఆలయ కమిటీ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా.మట్టా రాఘమయి దయానంద్, ఆత్మీయ అతిథిగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ తదితరులు హాజరవుతున్నట్లు ఆలయక కమిటీ తెలిపింది.

## నేడు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన
## - ఇందిరా డైరీ లోగో ఆవిష్కరణ

*మధిర అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం బోనకల్మధిరఎర్రుపాలెంమండలాలలో పర్యటించనున్నారు. ఇందిరా డైరీ లోగో ఆవిష్కరణ, సిసిఐ పత్తి కొను గోలు ప్రక్రియను పారంభించనున్నారు. రూ.26 కోట్లతో రావినూతల నుండి ప్రొద్దుటూరు వెళ్లే దహదారి విస్తరణ పనులకు భూమి పూజ చేయనున్నారు. 25 కోట్ల అంచనాతో రహదారి విస్తరణ మరమ్మత్తు పనులకు మధిర మండలంలోని సిరిపురం నుండి ఎన్టీఆర్ జిల్లా నెమలి వరకు రహదారి పనులకు భూమి పూజ చేయనున్నారు. మధిర తహశీల్దార్ కార్యాలయం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా డైరీ కార్యాలయాన్ని ప్రారంభించి లోగోను ఆవిష్కరించనున్నారు. అక్కడ స్వయం సహాయక గ్రూపులతో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు మాటూరు గ్రామం సమీపంలోని జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామం నుండి నాగవరప్పాడు గ్రామానికి రహదారి విస్తరణ పనులకు, చొప్పకట్లపాలెం గ్రామం నుండి బుచ్చిరెడ్డిపాలెం గ్రామం వరకు రహదారి పనులకు, మామునూరు, లక్ష్మీపురం మీదుగా బుచ్చిరెడ్డిపాలెం, మామునూరు నుండి రాజులదేవరపాడు వరకు రహదారి విస్తరణ పనులకు భట్టి భూమి పూజలు చేయనున్నారు.

## తెదేపా ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షునిగా డా.వాసిరెడ్డి

*మధిర అక్టోబర్ 28, ప్రభాతవార్త :*



తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కమిటీ జిల్లా కన్వీనర్గా మధిర పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధంను అధిష్టానం ఎంపిక చేసింది. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకు ఎన్ని అవాంతరాలు వచ్చినా జిల్లాలో పార్టీ నాయకులను, కార్యకర్తలను, సమన్వయంతో కాపాడుకుంటూ పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు పార్టీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈ బాధ్యతలను అప్పగించడం జరిగినట్లు తెలిసింది. వాసిరెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ జిల్లాలో పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తానని తెలిపారు.

## మత్స్యకారుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది



*పెనుబల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

మత్స్యకారుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని లంకాసాగర్ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 100'% రాయితీపై 6 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే లంకాసాగర్ ప్రాజెక్ట్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి, ఖమ్మం జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు శివ ప్రసాద్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, ఎఎంసి చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, మత్స్యసహకార సంఘం అధ్యక్షులు నీలాల గోపి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రంలోని పత్తిని విక్రయించండి
## - ఎమ్మెల్యే మట్టా రాగమయి




*తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కాలంటే రైతులు పత్తిని సిసిఐలోనే విక్రయించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కోరారు. సోమవారం తల్లాడలో సిసిఐ ద్వారా కొనుగోలు చేసే కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ డిఎంఓ ఎండి. హలీమ్, వైరా మార్కెట్ కార్యదర్శి ఎస్కె. సుల్తానా బేగంతో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు బయ్యర్, అధికారులు పత్తి కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. బయ్యర్ రైతుల పక్షాన ఇటు అధికారుల పక్షాన వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని స్వయంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంఓ హలీం, కార్యదర్శి సుల్తానా బేగం, మిల్లు యజమానులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, కాపా సుధాకర్, సూపర్వైజర్ విజయకుమారి, దుండేటి వీరారెడ్డి,తాళ్ళ జోసెఫ్, మల్లిఖార్జునరావు, పగడాల లచ్చిరెడ్డి, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో పొంగులేటి జన్మదిన వేడుకలు



*తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గోపిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా పసుమర్తి చందర్‌రావు

*కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడిగా కల్లూరు పట్టణానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలోని గుట్టల బజార్లో సోమవారం శ్రీ వాసవిక కన్యకా పరమేశ్వరి మండపంనందు జరిగిన ఈ ఎన్నికలో పసుమర్తి చందర్‌రావుకు ఒకే ఒక నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు ఎన్నికల అధికారులు దోసపాటి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావులు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఖమ్మంలోని వారి క్యాంప్ కార్యాలయంలో సత్కరించారు. మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చందర్‌రావును శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.

## సన్నరకం వరి ధాన్యం క్వింటాకు రూ. 500లు బోనస్



*కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ గ్రామంలో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి)ను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు పండించిన సన్నరకం వరి ధాన్యం క్వింటాకు రూ. 500లు బోనస్ అందిస్తున్నట్లు రైతులకు తెలిపారు. అనంతరం కల్లూరు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, పులి సాంబశివుడు, శివరాం కమిటి చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, పెద్దపల్లి నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, జక్కు కృష్ణయ్య స్వామి, బందెల రాధాకృష్ణమూర్తి, బుర్రి వీరయయ, శివాలయం మేనేజర్ ఎస్‌విడి. ప్రసాద్, ఎంపిఓ సురేష్, అధికారులు, ఏపిఎం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా

*తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



తల్లాడ శివాలయం వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. వి ని యె ా గ దా ర ు ల క ు అనుకూలంగా ఉండేలా నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, జోసెఫ్, ఎస్సై బి. కొండలరావు, వడ్డే రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



కూసుమంచి, అక్టోబర్28 (ప్రభాతవార్త) :

పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి భారీ కేక్‌కట్‌చేసి అభిమానులకు, నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన మంత్రి వ్యక్తిగత సహాయకుడు బీంరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు వందమంది అభిమానులు రక్తదానం చేసి పొంగులేటిపై అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా తుంబూరి మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా సేవాకార్యక్రమాలు నిర్వహించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, జూకూరి గోపాలరావు, హఫీజుద్దీన్, కొండ మహిపాల్, పెంద్ర అంజయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలు పెంచుకోవాలి





మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :

విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐని సందర్శించి పరిశీలించారు. తొలుత ఐటీఐ ప్రిన్సిపాల్, టీవో, ఏటీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐటీఐలో శిక్షణకు సంబంధించిన వివరాలు, ప్రాక్టికల్స్‌కు సంబంధించిన మెటీరియల్స్, వివిధ ట్రేడ్‌లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల విద్యార్థులకు అందజేసిన పుస్తకాలను విద్యార్థులు వినియోగించుకున్న తీరును పరిశీలించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని మంచి టెక్నీషియన్‌గా ఎదగాలన్నారు. అన్ని ప్రాక్టికల్స్, ల్యాబ్‌లను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఐటీఐ అభివృద్ధి కోసం పూర్తి సహాయసహకారాలు అందజేస్తానన్నారు. అనంతరం ఐటీఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన నిర్మాణ పనులు పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తిచేయాలన్నారు. అక్కడే ఉన్న గ్రంధాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్న పుస్తకాలను పరిశీలించి నిరుద్యోగ యువత గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, టీవో జి.రవి, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏటీవోలు మయ్యా శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఎ.నర్సయ్య, వేణుగోపాల్, సూపరింటెండెంట్ టిఎన్.జ్యోతిరాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా సొసైటీకే ఇసుకను కేటాయించాలి - జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో వినతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :

మా సొసైటీకి మిగిలిన ఇసుకను కేటాయించాలని కోరుతూ మణుగూరు మండలం చినరావిగూడెం సమ్మక్క-సారక్క ట్రైబల్ సాండ్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మా సొసైటీని రద్దుచేయిస్తామని మమ్ములను బెదిరిస్తున్న వ్యక్తి గంట్ల రమేష్‌పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ తెల్లం వెంకటరమణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి ఎన్నిక పట్ల హర్షం



నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షుడుగా కల్లూరుకు చెందిన పసుమర్తి చందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, జిల్లా మాజీ వర్కింగ్ ప్రసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సంఘం రాష్ట్ర కారన్యవర్గ సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తా రమేష్, సంఘం మండల కార్యదర్శి యర్రా నాగేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కొత్తా వేణుబాబు, కార్యవర్గ సభ్యులు మాటూరి సుబ్రమణ్యాం, యెందూరి బ్రహ్మాం, కొప్పు కృష్ణమూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు ఖమ్మం నగరం నందు ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావును వారు కల్సి శాలువాలు కప్పి, పూలబొకేలను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జమా మసీదు కమిటి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు



నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు జమా మసీదు కమిటి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్తడే కేక్‌కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో జమా మసీదు కమిటి అధ్యక్షుడు మహబూబ్‌అలీ, సభ్యులు ఎస్‌కే.సుభాన్‌మియా, షాకీర్, ఇమ్రాన్, అజీమ్, ఖాజా, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :

మణుగూరు ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ో ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ సమగ్ర సంస్కృతి-దేశాభివృద్ధి అనే అంశంపై అవగాహన కల్పించారు. అవినీతి అనేది క్యాన్సర్ కంటే భయంకరమైనదని, అవినీతి ఎక్కడ ఉన్నా దాన్ని మొగ్గలోనే తుంచివేయాలన్నారు. అవినీతి నిర్మూలన, పారదర్శకత, ఆవశ్యకతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రతిఏటా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు అవినీతిరహిత సింగరేణికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు, సింగరేణి ఉద్యోగులకు సమగ్రసంస్కృతి-దేశాభివృద్ధి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎంలు ఎస్.రమేష్, కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, అనురాధ, సర్వే అధికారి శైలేంద్రకుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ జె.శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు,వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సాయిల సురేష్, షాకీరాబేగం, హసీనా తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## విద్యారంగం బలోపేతం కోసం కృషి చేయాలి



నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

విద్యారంగం బలోపేతం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి వెల్లడించారు. అనాసాగరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాటశాల నందు ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తూ పదవీవిరమణ చేసిన అయినాల గోవిందరావు పదవీ విరమణ సన్మానసభ సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు చెరువుమాధారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందడపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల ప్రయోజనాలను వెంటనే అందించాలని డిమాండ్ చేసారు. ఉపాధ్యా యుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కరువు భత్యం బకాయిలు విడుదల చేయాలని, ఆరోగ్యకార్డుల ద్వారా అపరమితమైన వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన చెప్పారు. స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధాయు లను స్వంత జిల్లాలకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, సంఘం మాజీ జిల్లా నాయకులు నెల్లూరి వీరబాబు, రాజశేఖర్, సంఘం జిల్లా నాయకులు పిసురేష్, అరవిందకుమార్, నవాబ్‌సాహెబ్, గువయ్య, రాధాకృష్ణ, పురుషోత్తం, రవీందర్, వివిద ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు



నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్తడేకేక్‌ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కట్‌చేసి అందరికి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, నెల్లూరి భద్రయ్య, మాజీ ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మాజీ ఎంపిపి వజ్జ రమ్య, మండల కాంగ్రేస్ ఆఫీస్ ఇంచార్జ్ రాయపూడి నారాయణరావు, మండల కాంగ్రేస్ నాయకులు వేగినాటి లక్ష్మినర్సయ్య, లక్కం ఏడుకొండలు, కొమ్మూరి నరేష్, గుండా బ్రహ్మాం, జెర్రిపోతుల సత్యనారాయణ, సీతారాములు, వెంకటేష్ , నరేష్ పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు

**మణుగూరు, ప్రభాతవార్త,** : పట్టణంలో సోమవారం బీజేపీ సభ్యత్వనమోదు నిర్వహించారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ బీజేపీ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వనమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి, సభ్యత్వనమోదు జిల్లా ఇన్‌చార్జి వర్ధన్‌రెడ్డి, పొడియం బాలరాజు, బోగే చందర్‌రావు, లింగంపల్లి రమేష్, ఈసాల వెంకటేశ్వర్లు, శివప్రసాద్, బీర రమేష్, పల్లపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రాములోరి ప్రసాదం నాణ్యమైనదే

**-నిర్ధారించిన హైద్రాబాద్ ఫుడ్ లేబరేటరీ అధికారులు**

**-రామభక్తుల్లో వెల్లువిరిసిన హర్షాతిరేకాలు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి లడ్డూ ప్రసాదం నాణ్యమైనదేనంటూ ఫుడ్ లేబరేటరీ హైద్రాబాద్ అధికారులు నిర్ధారించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో భద్రాద్రి రామభక్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. వివరాలలోకి వెళితే ... తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా దేశ నలుమూలల ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ తిరుమల తిరుపతి









వేంకటేశ్వరుని లడ్డూ ప్రసాదం నాణ్యతగా లేదని పలు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాద్రి దేవస్థాన ప్రసాదాల తయారీకు ఉపయోగించే పదార్ధాలను తనిఖీ చేయాలని ఈవో ఎల్.రమాదేవి గత నెల 22వ తేదీన ఫుడ్ సేఫ్టీ అధికారులకు అధికారికంగా లేఖ రాసారు. దీంతో స్పందించిన ఫుడ్‌స్టేఫ్టీ అధికారులు 23వ తేదీన లడ్డూ, పులిహోర, చక్కెరపొంగలి, తదితర ప్రసాదాలలో వాడే పదార్ధాలను, ముడి సరుకులను సేకరించి పరీక్షల నిమిత్తం తమ వెంట తీసుకుని వెళ్ళారు. దీంతో రామభక్తుల్లో ఉత్కంఠ నెలకొంది. పరీక్షలలో ఏమని సమాధానం వస్తుందోనని యోచించసాగారు. ఈ తరుణంలో సోమవారం హైద్రాబాద్ ఫుడ్ లేబరేటరీ అధికారులు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో తయారు చేసే ప్రసాదంలో వాడే పదార్ధాలు నాణ్యతమైనవేనని తెలపడంతో భద్రాద్రి రామభక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పనితీరుపై ప్రశంసల వర్షం కురిపించారు. గతంలో లడ్డూ తయారీ వ్యవస్థలో ప్రక్షాళన నిర్వహించి, ప్రసాదాల తయారీ ఏర్పాట్లలో పకడ్బందీ చర్యలు తీసుకున్నారని గుర్తుచేసుకున్నారు. తిరుపతి లడ్డూ విషయంలో వెలువడిన వివాదం కారణంగా రామభక్తుల్లో సందేహం రాకముందే ముందస్తుగా తానే స్వయంగా ఫుడ్‌సేఫ్టీ అధికారులకు లేఖ రాసి పరీక్షలకు పంపడం అభినందనీయమని రామభక్తులు, స్థానికులు కొనియాడారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేసే చర్యలు చేపట్టాలి

**- మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య**

కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:



ప్రజావాణికి వచ్చినటువంటి దరఖాస్తులు త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కమీషనర్ అభిషేక్ అగస్త్య వివిధ విభాగాల అధికారులను ఆదేశించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయలో సోమవారం కమీషనర్ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. బైపాస్‌రోడ్‌లో నివశిస్తున్నటువంటి ఒక ఇంటి యజమాని తమ ఇంటి వెనుకాల పాత ఇనుపకొట్టు వారు ప్రతి వారం ప్లాస్టిక్‌ని తగలబెడుతూ ఉండటం వల్ల బాగా పొగ వస్తుందని అధికారులకు చెప్పిన వినిపించుకోవటం లేదని శానిటరీ సూపర్‌వైజర్‌ని పిలిచి ఆ దుకాణం వారికి వెళ్లి చెప్పిన ఫైన్ విధించాలని చెప్పగా శానిటరీ సూపర్‌వైజర్ వారికి రెండు రోజుల క్రితమే ఫైన్ వేశామని మరల తగలబెడితే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పామని కమీషనర్‌కు వివరించడం జరిగింది. రాపర్తినగర్‌లో ఉంటున్న ఇంటి యజమానులు వారి ఇంటి ఎదురుగా వారు పశువుల పెంపకం చేపడుతున్నారని, ఆ పశువులను పెంచి ఆ పెండని గడ్డిని శుభ్రం చేయకుండా మొత్తం కాలువలోకి పడేస్తున్నారని వాటి వల్ల దోమలు ఎక్కువగా వస్తున్నాయని కంప్లైంట్ ఇస్తే శుభ్రం చేపిస్తామని సూపర్‌వైజర్ చెప్పడం జరిగింది. అదే విధంగా రెవెన్యూ కంప్లైంట్స్ ఎక్కువగా వస్తున్నందున ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అవి పరిష్కరించేలా చర్యలు చేపట్టారని ఆర్వోగారిని ఆదేశించడం జరిగింది.

## పలువురు ఉన్నతాధికారులు బదిలీలు

ఖమ్మం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:
ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్‌గా బాద్యతలు నిర్వహించిన మధుసూదన్ నాయక్ మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. సిద్దిపేటలో జెసిగా పనిచేసిన శ్రీనివాసరెడ్డి ఖమ్మం అదనపు కలెక్టర్‌గా రానున్నారు. ఖమ్మంలో ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న డిఆర్‌వో స్థానానికి నిర్మల్‌కు చెందిన భుజంగరావు డిఆర్వోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఖమ్మంలో ఆర్డీవోగా పనిచేసిన గణేష్ తొర్రూర్‌కు బదిలీ కాగా, తొర్రూర్‌లో విధులు నిర్వహిస్తున్న నర్సింహారావు ఖమ్మం ఆర్డీవోగా రానున్నారు. జిల్లాలో ముఖ్యమైన పోస్టులకు సంబంధించిన పలువురు ఉన్నతస్థాయి అధికారులు బదిలీ కావడం వారి స్థానంలో వెంటనే ఆయా పోస్టులను భర్తీ చేయడం గమనార్హం.

## టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా

**-తాలిపేరును ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

చర్ల, ప్రభాతవార్త ::
మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సోమవారం సందర్శించారు. తాలిపేరు ప్రాజెక్టు పరిసర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించారు. ఇరిగేషన్ పరిధిలోని ఖాళీ స్థలాన్ని గుర్తించి ఆ శాఖ అధికారులు మండల అధికారుల సమన్వయంతో వెదురు మొక్కల వనాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాజెక్టుకు చెందిన స్కడాం సిస్టమ్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాంప్రసాద్, డీఈ తిరుపతి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్య, సీడీపీవో చైతన్య, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:
ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన ఎస్.శ్యామ్‌కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించానని, 50శాతం వైకల్యంఉందని తనకు ఎక్కడైనా ప్రైవేట్‌లో కూర్చుని చేసుకునే ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బొనకల్లు మండలం గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సామ్రాజ్యం కేంద్ర ప్రభుత్వ



స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పొందుతున్నానని తనకు ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమి ఇచ్చిందని దానిని అమ్ముకునేందుకు ఎన్‌ఓసి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ రికార్డులను వెరిఫై చేసి 7రోజులలో రిపోర్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ, వానాకాలం యాసంగి రైతు భరోసా నిధులు,సన్నరకంలతో పాటు దొడ్డు రకం ధాన్యానికి 500రూపాయల బోనస్, మిగిలిన పంటలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా రెవెన్యూ అధికారికి రాస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు పంపాలని కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం సఖినవీడు గ్రామానికి చెందిన చిన్నం రత్తయ్య ప్రమాదం



కారణంగా తన ఎడమ కాలు తీసివేయడం జరిగిందని, తనకు సదరన్ స్లాట్ బుకింగ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ తదుపరి సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జెడ్పి సిఈవో దీక్షారైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు కలెక్టరేట్ ఏఓ అరుణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వంటి మత్తు పదార్ధాలను రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి

**-బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం జిల్లా ఎప్పీ రోహిత్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్ధవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్ధాలను అక్రమంగా



రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్, ఎస్సైలు రాజేష్, నాగబిక్షం, సిబ్బంది పాల్గొన్నారు.

# మిరపలో సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడులు : ఏవో బాలాజీ



*కొణిజర్ల, ,అక్టోబర్ 28, ప్రభాతవార్త :*
మిరపలో సస్యరక్షణ చర్యలతోనే తెగులు నివారించే అధిక దిగుబడులు సాధించవచ్చునని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయాధికారి బాలాజీ సోమవారం పేర్కొన్నారు. కొణిజర్లలో రాయల అనంతరామయ్య మిరప తోటలను రైతులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మిరపలో సమయానుకూలంగా సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ముందుగా మిరపలో వీలు ఉన్నంత వరకు పై పాటు చేసుకోవాలని, దీని వలన భూమిలో ఉన్న వేరు కదలటం వలన గాలి, ఎనీరు, పోశకాలు తీసుకొని మిరప మొక్కలు వేపుగా పెరుగుతుందని, భూమి ఆరటం వలన వేరఉ కుళ్ళుడు, కాండం కుళ్ళుడు రాకుండా ఉంటుంది. మిరపలో పై పాటు చేసుకోవటం వలన మంచి ఉపయోగం ఉంటుందని ప్రతీ రైతు మిరపలో ఇప్పుడు పై పాటు చేయటానికి ఏడ్లు వ్యవసాయం చాలా తక్కువ ఉన్నదునా అంతర కృషి చేయటానికి మినీ ట్రాక్టర్‌లు వచ్చాయి. కావునా అందరు వీలున్నందవరకు అంతర కృషి చేయాలని ఎరువులు మోతాదుకి మించి వెయ్యవద్దు, అధిక ఎరువులు వేసేనత తెల్లదోమ, పచ్చదోమ అధికంగా కనిపిస్తుంది. దీని వలన దిగుబడులలో ప్రభావం చూపిస్తుందని వాతావరణం మార్పుల నల్లతామర పురుగు రావటానికి అనుకూలంగా ఉంది. అదే విధంగా తెల్లదోమ కూడా కనిపిస్తుంది. వీటి నివారణకు ముందుగా పురుగు మందులు కంటే సస్యరక్షణ చర్యలు తీసుకొని మిరప మొక్కలు వేపుగా పెరుగుతుందని, భూమి ఆరటం వలన వేరు కుళ్ళుడు, కాండం కుళ్ళుడు రాకుండా ఉంటుంది. మిరపలో పై పాటు చేసుకోవటం వలన మంచి ఉపయోగం ఉంటుందని, ప్రతీ రైతు మిరపలో ఇప్పుడుపై పాటు చేయటానికి ఎడ్లు వ్యవసాయం చాల తక్కువ ఉన్నందునా అంతర కృషి చేయటానికి మినీ ట్రాక్టర్‌లు వచ్చాయి. కావునా అందరు వీలున్నంతవరకు అంతర కృషి చేయాలని, ఎరువులు మోతాదుకి మించి వెయ్యావద్దు. అధిక ఎరువులు వేసేనత తెల్లదోమ , పచ్చదోమ అధికంగా కనిపిస్తుంది. దీని వలన దిగుబడులలో ప్రభావం చూపిస్తుందని, వాతావరణం మార్పుల నల్లతామర పురుగు రావటానికి అనుకూలంగా ఉంది. అదే విధంగా తెల్లదోమ కూడా కనిపిస్తుంది. వీటి నివారణకు ముందుగా పురుగు మందులు కంటే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని, ముందుగా తెల్లదోమ నివారణకు పసుపు జిగురు అట్టాలు ఎకరాకు ఒక 50, మిరప చేలో మొక్క కంటేఏ ఒక అడుగు ఎత్తులో పెట్టుకోవాలని తద్వారా తెల్లదోమ పసుపు జిగురఉ అట్టాలకు ఆకర్షించ బడి దానికి అతుక్కొని చనిపోతాయి. అదే విధంగా నీలి బ్లూరంగు జిగురు అట్టాలు పెట్టుకుంటే నల్లతామర పురుగు మీ మిరప చేలోకి వస్తే నీలి బ్లూ రంగు జిగురు అట్టాలకు అతుక్కొని చనిపోతాయి. కావునా మిరప వేసిన ప్రతి రైతు పసుపు 50, నీలి రంగు 50, జిగురు అట్టలు ఒక ఎకరాకు పెట్టుకోవాలి. ఇలా కాకుండా తెల్లదోమ నల్లతామర పురుగు ఉధృతి ఎక్కువ ఉంటే వేప నూనె 1500లు ఫామ్ అయితే 5ఎంఎల్/ఒక లీటర్‌కు, 10000పీపీఎం అయితే 2ఎంఎల్/ఒక లీటర్‌కు కలిపి పిచకారి చేయటం వలన తెల్లదోమ నల్లతామర పురుగు మొదటి దశలోనే అదుపులో పెట్టుకోవటం వలన మంచి దిగుబడులు సాధించవచ్చు. మిరపకు 2,3మందులు కలిపి పిచికారి చేయవద్దు, అలా చేయటం వలన ఒక మందు పనితనం సగం తగ్గుతుంది. మరో మందు పని చేయొద్దు. అలా చేయటం వలన ఒక మందు పనితనం సగం తగ్గుతుంది. మరో మందు పనిచేయొద్దు. కావునా 2మందులు కలిపి పిచికారి చేయవద్దని బయో మందులు అస్సలు కొట్టవద్దని వాటిలో హార్మన్స్ అనగా జిబ్బరిలిక్ ఆమ్లం, ఆక్సీన్‌లు, సింతంటిక్ పైరిత్రాఇడ్‌లు మందులు కలిసినా మిశ్రమంలు ఉంటాయి. కావునా బయో మందులు పిచికారి చేయొద్దు. పైన చెప్పిన విధంగా మిరప రైతులు సరైన సస్యరక్షణ చర్యలు చెపట్టటం వలన తెగుళ్ళు నివారించడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.

# ఉపాధి హామీ పథకంతో పేదరికం నిర్మూలన

## అడిషనల్ పీడీ శిరీష, ఏపీడి వెంకటపతిరాజు

*కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తున్నట్లు అడిషనల్ పీడీ డి.శిరీష, ఏపీడి వెంక టపతిరాజు, ఏంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి స్పష్టం చేశారు.కామేపల్లి రైతు వేదిక ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ 15వ,సామాజిక తనిఖీ ప్రజా వేదికలో వారు పాల్గొని ప్రసంగించారు.పథకం అమలు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, కరువు నియంత్రణ, వలసలను అరికట్టడం జరిగిందన్నారు.పేదలు, కూలీలకు చేతినిండా పని కల్పించి కడుపునిండా తద్వారా అన్నం పెట్టడం జరిగిందన్నారు.పథకంను పేదలు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పథకం అమలులో అవినీతి అక్రమాలకు తావు లేకుండా సిబ్బంది పని చేయాలని కోరారు.ప్రజా వేదికలో ఏప్రిల్ 1, 2023నుండి మార్చి 31, 2024వరకు మండలంలో పథకం కింద నిర్వహించిన పనులను సామాజిక తనిఖీ ద్వారా వచ్చిన ఆరోపణలపై సమీక్షించారు.అందుకు సంబంధించిన ఆధారాలను పరిశీలించారు.రాత్రి పొద్దుపోయే వరకు ప్రజా వేదిక ొనసాగింది.మండలంలో మొత్తం 24గ్రామ పంచాయితీలు ఉండగా వాటిలో తోలిరోజు 11పంచాయితీలకు సంబంధించి సమీక్షించారు.మిగిలిన పంచాయితీలను మంగళవారం నిర్వహించనున్న సామాజిక తనిఖీ ప్రజా వేదికలో చర్చించనున్నారు.ఈ నెల 14 నుండి 27వ, తేదీ వరకు నిర్వహించి సామాజిక తనిఖీ బృందం రూపొందించిన తుది నివేదికను



ప్రజా వేదికలో సమర్పిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్,జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ అభిలాష్, అంబుడ్స మెన్ రమేష్‌బాబు, విజిలెన్స్ అధికారులు పవన్, శాస్త్రీ,పిఆర్ ఏఈ వాసు, ఎస్సీఆర్‌పి సాంబశివరావు, ఎస్జియం ఏ.నరేందర్, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు భాస్కర్, బావ్‌సింగ్, సుప్రియ, డేవిడ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు, మేట్లు, కూలీలు, ముఠామేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే వసతి గృహాన్ని సందర్శించిన జడ్జి

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి సోమవారం వేపలగడ్డ, సుజాతనగర్‌లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌కు ఆదేశించారు. తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట పురుషోత్తంరావు, రాజమల్లు పాల్గొన్నారు.

## ఐలూ రాష్ట్ర మహిళా కన్వీనింగ్ కమిటీ సభ్యులు ఎంపిక

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*





ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనింగ్ కమిటీకి సభ్యులుగా జిల్లా నుంచి జీకే అన్నపూర్ణ, నంద్యాల ఎన్నికయ్యారు. రెండు రోజుల పాటు ఖమ్మంలో జరిగిన మహిళా న్యాయవాదుల రాష్ట్ర కన్వెన్షన్ ముగింపులో కమిటీని ఎన్నుకున్నారు. చందాల శైల కన్వీనర్‌గా, మోత్కూరి వనజ, ఎల్లావుల మంజులత, రామలక్ష్మి కో కన్వీనర్లుగా ఎన్నికయ్యారు. ఈ సభలో హఃకోర్టు న్యాయమూర్తి శ్రీసుధ, సీనియర్ జర్నలిస్టు వనజ, కొల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## దళిత బంధు సమస్యపై కలెక్టర్ ను కలిసిన బీజెపి శ్రేణులు...



*చింతకాని అక్టోబర్ 28, ప్రభాతవార్త :*
దళిత బంధు పెండింగ్ సమస్యను పరిష్కరించాలని చింతకాని బీజెపి మండల అధ్యక్షులు కొండా గోపీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. చింతకాని మండలంలోని దళిత బంధును గత ప్రభుత్వంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని దాదాపుగా చింతకాని మండలంలో దళిత కుటుంబాలు 3000 పై చిలుకు ఉన్నప్పటికీ, ఇంకా ఎంపిక చేసి దళితబంధు రానటువంటి కుటుంబాలు సుమారుగా 800 పై చిలుకు దళిత కుటుంబాలకు రావాల్సి ఉందన్నారు. రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలనీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. దీంతో స్పందించిన కలెక్టర్ అతి త్వరలోనే వచ్చే నెలలో దళిత బంధు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మడుగుల చిన్ని కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అనగాని రామారావు, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి, దళిత బంధు బాధితులు వెంకయ్య, శ్రీను, సత్తెనపల్లి రాజు, హనుమంతు, వెంకటేశ్వర్లు , రామయ్య తదితరులున్నారు.

## టీచర్ జయకుమార్‌కు ఘన సన్మానం



*కొణిజర్ల,అక్టోబర్ 28,, ప్రభాతవార్త :*
మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామానికి చెందదిన పాపగంటి జయకుమార్ ఇటీవల డీఎస్సీ ఉద్యోగ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉద్యోగం సాధించిన సందర్భంగా సోమవారం చిన్నమునగాల గ్రామంలో సీపీఎం మండల మహాసభలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, తాళ్ళపల్లి కృష్ణ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావులు శుభాభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఉన్నత విద్యను నేర్పి ఉన్నత శిఖరాలను అధిరోహించలాగున కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చిన్నమునగాల గ్రామ కార్యదర్శి చింతనాప్పు నర్సింహారావు, పలువురు సీపీఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జడ్జి





*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*
సోమవారం ఛమన్‌బస్తీలోని ముత్తబాయి మెమోరియల్ జ్యోతి అనాథ వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీకి ధరఖాస్తును ఇవ్వాలని, ఉచితంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:

కొత్తగూడెంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. పాత డిపో వద్ద పొంగులేటి జన్మదినం సందర్భంగా కబడ్డీ క్రీడల జిల్లా కాంగ్రెస్ నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రావు, నాగ సీతారాములు, కోనేరు చిన్ని, ఆళ్ల మురళి, ఊకంటి గోపాలరావులు భారీ కేకును కట్ చేశారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రకాశం సేనఉటడియం వరకు భారీ ర్యాలీ చేశారు. మోటార్ సైకిళ్లు, ఎడ్ల బండ్లు, కొమ్ము నృత్యాలతో క్రీడాకారులు, పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీతో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, రాందాస్‌నాయక్, క్యాంపు కార్యాలయం ఇంచార్జి దయాకర్‌రెడ్డి, చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల ఆధ్వర్యంలో పొంగులేటి



## జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు వివిధ ప్రాంతాల్లో కంచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు ఎవరికీ ఇబ్బంది వచ్చినా మంచి అయినా, చెడు అయినా ముందుండి భరోసా ఇచ్చే నాయకుడు పొంగులేటి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమర్, హజీజ్, గణేష్, చొప్పరి సుధాకర్, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, దుర్గ, సంతోష్, శివ, రామన్, బాబురావు, భాస్కర్,దాబా నాగేశ్వరరావు, రుక్మిణి పాల్గొన్నారు.

## ముగిసిన హనుమాన్ ఛాలీసా




మంచుపల్లి, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:

హనుమాన్‌ఛాలీసా కార్యక్రమం ఘనంగా ముగిసింది. ప్రజలందరూ సోదరభావంతో మెగాలని వాసుదేవానంద భారతి స్వామి హనుమాన్ భక్తులను ఆశీర్వదించడానికి వక్కలంక నుంచి వచ్చిన కుర్తాలం పీఠాధిపతి శిష్యులు వాసుదేవానంద భారతి స్వామి జెన్కో కాలనీలో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మాన్ని పాటిస్తూ సామరస్యంగా మెలగాలని, దేశానికి మూల స్తంభమైన కుటుంబ వ్యవస్థను రక్షించుకోవాలని ఆకాంక్షించారు. జెనెక్కు ఏడీఈ పావని, కిషోర్ , చిరంజీవి, రామచంద్రరావు, భక్తులు పాల్గొన్నారు.

## ఇక నుండి ఇంటి వద్దకే ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు

### ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మీ

సత్తుపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



సత్తుపల్లి ఆర్టీసి డిపో పరిధిలో హైదరాబాదులో ఆర్టిసి లాజిస్టిక్ పార్శిల్స్ ను ఇక నుండి ఇంటి వద్దకే చేరవేయనున్నట్లు సత్తుపల్లి ఆర్టీసి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధి నుండి హైదరాబాదు రాజధాని నగరంలో 31 ప్రాంతాలో వినియోగదారులకు ఈ అవకాశం కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో పార్శిల్స్ ను బుకింగ్ చేసునే కష్టమర్లు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలని ఆమె కోరారు. పార్శిల్‌ను బుకింగ్ చేసుకునే వారు తప్పనిసరిగా పూర్తి చిరునామాతో పాటు పిన్‌కోడ్ నంబర్లు బుకింగ్ కేంద్రాల వద్ద తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సత్తుపల్లి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె. మునీర్ పాషా సెల్ నెం: 9154298585 కు సంప్రదించాలని డిఎం రాజ్యలక్ష్మీ కోరారు.

## మంత్రుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి

### పొంగులేటి వేడుకల్లో ఎమ్మెల్యే



సత్తుపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గాన్ని జిల్లాలోని ముగ్గురు మంత్రుల సహాయ, సహకారాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ , సమాచార గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులు మాట్లాడుతూ సత్తుపల్లి



నియోజకవర్గాన్ని జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహాయ, సహకారాలతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎఎంసి చైర్మన్, దోమ ఆనంద్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కౌన్సిలర్లు పద్మవతి జ్యోతి,

గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, కమల్ పాషా, ఉడతనేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిన 50 కుటుంబాలు :

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన మండల ఎంపిటీసీల సంఘం మాజీ అ ధ్యక్షులు తుమ్మూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే డా . మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం గ్రామాల్లో ఉన్నటువంటి పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, అ ం దరూ ఐక్యమత్యంతో పని చేసి అత్యధిక స్థానాలను గెలిపించుకునే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోండి

సత్తుపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వారు పండించిన ధాన్యాన్ని విక్రయించుకొని కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ రైతులను కోరారు. సత్తుపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం అయ్యగారిపేటలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి మధ్య దళారుల బెడద లేకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నరకం వరిధ్యాన్యం క్వింటాకు రూ. 2320 చొప్పున, రెండవ రకం క్వింటాకు రూ. 2300 చొప్పున వీటితో పాటు క్వింటాకు రూ.500 బోనస్‌ను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు రైతులకు వివరించారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా అన్ని దశలవారీగా అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు అఅన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని, రూ.2 లక్షల రుణమాఫీ పేరుతో ఇప్పటికే రూ. 18 వేల కోట్లు రుణ మాఫీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అ ధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గాదె చన్నారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్, సొసైటీ సీఈవో సతీష్, సిబ్బంది రైతులు హాజరయ్యారు.

## సింగరేణిలో విజిలెన్స్ వారోత్సవాలు

సత్తుపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని కిష్టారం ఓసీలో



సోమవారం నుండి వచ్చే నెల 3వ తేదీ విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈసందర్భంగా సోమవారం ఈ విజిలెన్స్ వారోత్సవాలను ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ ప్రారంభించి వారం రోజుల పాటు జరిగే ఈ విజిలెన్స్ వారోత్సవాల్లో సమగ్ర సంస్కృతి, దేశ పురోభివృద్ధి సాధించుటకు ఉద్యోగులందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు. అదే విధంగా అనంతరం ఉద్యోగులందరితో మేనేజర్ రామకృష్ణ సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధనపు మేనేజర్ వి. బాబు, ఇంజనీర్ మాధవరావు, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ కిషోర్, ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ బాలాజీ, సంక్షేమాధికారి విజయ్ సంధీప్, కిష్టారం ఓసీ ఉద్యోగులు పాల్గొన్నారు. ,

## సింగరేణిలో మంత్రి పొంగులేటి వేడుకలు :

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనల మేరకు జేవీఆర్ సిహెచ్‌పి, జేవీఆర్ ఓసి, కిష్టారం



ఓసీల్లో బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జేవీఆర్ ఓసీలో ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐఎన్‌టియుసి కొత్తగూడెం రీజియన్‌లో ఇల్లందు, కొత్తగూడెం, మణుగూరు కార్పొరేట్ గెలుపుకు మంత్రి పొంగులేటి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా యూనియన్ తరపున క్రాంతి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కార్మికులకు నిత్యం అండదండగా ఉంటూ ప్రజా సేవలో అలుపెరగని నాయకుడిగా, పేదల పాలిట పెన్నిదిగా ఉన్న శ్రీనివాసరెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని తీగల క్రాంతి కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్‌టియుసి జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ రామారావు, జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ, జేవీఆర్ సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ పి నాగేశ్వరరావు, ఆ సంఘం నాయకులు కాసర్ల సమ్మయ్య, ప్రసన్న, మురళీ, కోటి , సురేష్, అఫ్రోజ్, హేమంత్, ఐవి రెడ్డి, వెంకటేశ్వర్లు, నరేందర్, జనగామ శ్రీనివాస్, రవి, పొట్టి కిరణ్, రఫీ, నాగేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.